ప్రజాశక్తి
ఆదివారం 29 డిసెంబర్ 2024 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

మీడియాతో మాట్లాడుతున్న ఎస్‌పి దామోదర్

# క్షేమంగా ఇంటికి చేర్చారు..

- మిస్సింగ్/కిడ్నాప్ కేసులపై ఎస్‌పి దామోదర్ ప్రత్యేక చొరవ
- కుటుంబసభ్యులకు 367 మంది అప్పగింత
- తల్లిదండ్రులకు కౌన్సెలింగ్

తల్లి వద్దకు చేర్చిన ఓ చిన్నారితో ఎస్పీ దామోదర్

**ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్**

రాష్ట్ర డిజిపి ఆదేశాల మేరకు జిల్లాలో మిస్సింగ్ కేసులపై జిల్లా ఎస్‌పి ఏఆర్ దామోదర్ ప్రత్యేక దృష్టి సారించారు. ఆయన ప్రత్యేక చొరవతో జిల్లాలో గత ఆరు నెలల్లో తప్పిపోయిన/కిడ్నాప్ అయిన బాలబాలికలు/మహిళలు/పురుషులను 367 మందిని గుర్తించి.. వారిని క్షేమంగా ఇంటికి చేర్చారు. వీరిలో 42 మందిని శనివారం జిల్లా పోలీస్ కార్యాలయానికి పిలిపించి.. తల్లిదండ్రులకు ఎస్‌పి కౌన్సెలింగ్ నిర్వహించారు. జిల్లాలోని మిస్సింగ్ కేసులను ఛేదించేందుకు ఎస్‌పి అన్ని పోలీస్ స్టేషన్ల అధికారులతో తరచూ సమావేశాలు నిర్వహిస్తూ తగిన మార్గదర్శకాలు, సలహాలు ఇచ్చారు. మిస్సింగ్ కేసులను త్వరితగతిన ఛేదించటానికి అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలో ప్రత్యేక బందాలతో గాలింపు చర్యలు చేపట్టారు. పోలీస్ అధికారులు తప్పిపోయిన వారి సమగ్ర సమాచారం సేకరించి చుట్టుప్రక్కల ప్రాంతాలు, ఇతర రాష్ట్రాలలో(అసోం రాష్ట్రం) గాలించి, సాంకేతికత ఉపయోగిస్తూ 367 మందిని గుర్తించి వారి తల్లిదండ్రులకు క్షేమంగా అప్పగించారు. తప్పిపోయిన తమ వారిని వెతికి పట్టుకుని క్షేమంగా తమకు అప్పగించి తిరిగి తమలో ఆనందాన్ని నింపిన జిల్లా ఎస్‌పి, పోలీస్ అధికారులకు కుటుంబ సభ్యులు హదయపూర్వక కతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, ఏఆర్ అదనపు ఎస్‌పి అశోక్‌బాబు, సబ్ డివిజన్ డిఎస్‌పిలు ఆర్.శ్రీనివాసరావు, లక్ష్మి నారాయణ, నాగరాజు, మహేశ్వరరావు, సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

## ఒకే సీజన్‌లో

# మూడు సార్లు పంట నష్టం

- అక్టోబరు నుంచి డిసెంబర్ వరకూ వర్షాలతో రైతులు కుదేలు
- ఖరీఫ్, రబీ పంటల సాగుపై తీవ్ర ప్రభావం..
- దిగుబడిపైనా ఆందోళన

కొండపిలో పూత రాలిపోయిన కంది పంట

**ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో**

ఈ ఏడాది బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనాలు వ్యవసాయ రంగాన్ని అతలాకుతలం చేశాయి. ఖరీఫ్, రబీ పంటలపై తీవ్ర ప్రభావం చూపింది. సాగు చేయడం వర్షాలకు మునిగిపోవడం.. మళ్లీ నాట్లు లేదా విత్తనాలు వేయడం.. కొంత పెరిగాక వర్షాలకు మునగడం ఇదే జరుగుతోంది. అక్టోబర్ నుంచి డిసెంబరు వరకూ అంటే ఒకే సీజన్‌లో మూడుసార్లు పంటలు వర్షాలకు మునిగాయి. వేలాది హెక్టార్లు ఎందుకు పనికిరాకుండా పోయాయి. మిగతా పంటలపైనా దిగుబడి ప్రశ్నార్థకంగా మారింది. ప్రస్తుతం మూడు రోజులుగా పట్టిన ముసురు వానలకు 11,505 హెక్టార్లు మునక వేసింది. వివిధ రకాల పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఇంకా నీళ్లలో వేలాది హెక్టార్లలో పంటలున్నాయి. వాటి పరిస్థితి ఏమిటన్నదీ తేలాల్సి ఉంది. ఎందుకూ పనికిరావని తేలిన వాటినే నష్టంలోకి తీసుకుంటున్నారు. ప్రస్తుతం 175 గ్రామాల్లో పంటలు మునిగినట్లు వ్యవసాయ శాఖ తేల్చింది. ఇంకా నష్టం రోజురోజుకూ పెరుగుతోంది. మినుము ఎందుకు పనికి రాకుండా పోయింది. అలసందలు తడిచి పోయాయి. మిర్చి కలాల్లోనే ఉన్నాయి. వాటిని కాపాడుకునేందుకు రైతులు అవస్థలు పడుతున్నారు. ఇలా చేతికందుతోన్న పంటలను కాపాడుకునేందుకు ఇబ్బందులు పడుతున్నారు. తడిసిన వరి, ▶ 2లో

మాట్లాడుతున్న మంత్రి స్వామి

# అక్రమార్కులపై చర్యలు తీసుకుంటాం..

మంత్రి స్వామి ▲ 5లో

# బోధన లేక..చదువు సాగక..

- సమ్మెలో ఔట్‌సోర్సింగ్ ఉపాధ్యాయులు
- గిరిజన గురుకులాల్లో నిలిచిన విద్యా బోధన
- చదువులు కోల్పోతున్న గిరిజన బిడ్డలు
- స్పందించని పాలకులు
- ఆందోళనలో విద్యార్థులు, తల్లిదండ్రులు

గిరిజన గురుకుల పాఠశాల

**ప్రజాశక్తి-మార్కాపురం**

ఆంధ్రప్రదేశ్ గిరిజన గురుకుల పాఠశాలల చదువులు రాష్ట్రవ్యాప్తంగా చతికిలపడ్డాయి. ఆ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులంతా నెలన్నరగా సమ్మెలో కొనసాగుతున్నారు. పరీక్షల సమయం దగ్గర పడుతున్నా విద్యాబోధన లేక విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. వచ్చే పది పరీక్షల్లో నెగ్గడం ఎలా అని పదో తరగతి విద్యార్థులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. గిరిజన గురుకులాల్లో పనిచేస్తున్న వారంతా ఔట్ సోర్సింగ్ పద్ధతిలో కొనసాగుతున్న వారే. సంవత్సరాల తరబడి విద్యార్థినీ, విద్యార్థులకు విద్యా బోధనలో కొనసాగుతున్నప్పటికీ జీతం మాత్రం గొర్రె తోక బెత్తెడు అన్న చందంగానే ఉంది. ఈ నేపథ్యంలో ఆ పాఠశాలల్లో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉపాధ్యాయులంతా రాష్ట్ర వ్యాప్తంగా వేతనాల పెంపుతో పాటు రెగ్యులర్ చేయాలని లేదా కాంట్రాక్ట్ పద్ధతిపై తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించలేదు. గిరిజన శాఖతో పాటు విద్యాశాఖ మంత్రి లోకేష్‌ను కలిసి సమస్యను విన్నవించారు. చివరకు సిఎం చంద్రబాబును సైతం కలిసి సమస్యలు విన్నవించుకున్నారు. ఫలితం లేకపోయింది. కనీసం హామీ కూడా లభించకపోవడంతో నిరవధిక సమ్మెలో కొనసాగుతున్నారు.

ఎపి గిరిజన గురుకుల పాఠశాలల్లో విద్యా బోధన ఔట్ సోర్సింగ్‌పై పని చేస్తున్న సిబ్బందిపై ఆధారపడింది. నోటిఫికేషన్ విడుదల చేసిన తరువాత రెగ్యులర్ ఉద్యోగుల నియామక ప్రక్రియ మాదిరిగా అన్ని రకాల పరీక్షలు నిర్వహించి ఔట్‌సోర్సింగ్‌పై ట్రైనీ గ్రాడ్యుయేట్ టీచర్స్‌గా (టిజిటి) ఎంపిక జరిగింది. ప్రారంభ సమయంలో జీతమే ఇప్పటికీ అమలులో ఉంది. ఒక్కొక్కరికి రూ.14,800 చొప్పున జీతం కాగా అన్ని కటింగ్స్ పోను చేతికి వచ్చేది రూ.12913 మాత్రమే. 15 సంవత్సరాలకు పైగా పనిచేస్తున్నా ప్రారంభంలో ఇచ్చే వేతనంతో సరిపెడుతోంది ప్రభుత్వం. విచిత్రం ఏమిటంటే అక్కడ పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ అటెండర్ వేతనం కన్నా వీరి వేతనం తక్కువగా ఉండటం గమనార్హం.

ఔట్‌సోర్సింగ్ పద్ధతిపై నియమితులైన ట్రైనీ గ్రాడ్యుయేట్ టీచర్స్ ▶ 2లో

మాట్లాడుతున్న బత్తుల పద్మావతి

## బాలల హక్కులకు

# భంగం కలిగిస్తే కఠినచర్యలు

రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు బత్తుల పద్మావతి

**ప్రజాశక్తి-చీరాల**

పాఠశాలల సిబ్బంది బాలల పట్ల ఎలాంటి వివక్షత చూపినా, హక్కులకు భంగం కలిగించినా కమిషన్ కఠిన చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు బత్తుల పద్మావతి హెచ్చరించారు. కమిషన్ సభ్యులు పద్మావతి శనివారం చీరాలలో పర్యటించారు. స్థానిక హైదర్ పేట ఎంపీపీ స్కూల్‌ను సందర్శించి రికార్డ్స్ పరిశీలించారు. పిల్లలతో మాట్లాడారు. అనంతరం మెనూ పరిశీలించారు. ఉపాధ్యాయులు బాలల భవిష్యత్తుకి పునాదులు వేసే మార్గదర్శకులుగా ఉండాలని, పిల్లల హక్కులకు భంగం కలిగిస్తే వారిపై జువినల్ జస్టిస్ యాక్ట్ చట్టం ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పిల్లలు అందరికీ పౌష్టికాహారం అందేలా చూడాలని, ఎవ్వరూ రక్తహీనతతో బాధపడకూడదని హెచ్చరించారు. అనంతరం చీరాల రోటరీ క్లబ్‌లో చైల్డ్ కమిషన్ మెంబర్ హోదాలో వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులతో సమావేశమై రివ్యూ నిర్వహించారు. కార్యక్రమంలో డిస్టిక్ ప్రొబిషన్ ఆఫీసర్ సౌందర్య, మహిళా, శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఉమా, బాలల సంక్షేమ కమిటీ సభ్యురాలు, ఎస్సై రాజ్యలక్ష్మి, చైల్డ్ కేర్ ఇనిస్ట్యూషన్స్ ఇన్‌ఛార్జులు పాల్గొన్నారు.

# శిథిలావస్థలో తహశీల్దార్ కార్యాలయం

## పెచ్చులూడుతున్న భవనం పైకప్పు ● ఆందోళనలో ఉద్యోగులు

**ప్రజాశక్తి-నాగులుప్పలపాడు**

నాగులుప్పలపాడు తహశీల్దార్ కార్యాలయ భవనం శిథిలావస్థకు చేరింది. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారు. ఈ మండలంలో 23 గ్రామ పంచాయతీలు, 20 సచివాలయాలు, 18 రెవెన్యూ గ్రామాలు ఉన్నాయి. 1984లో మండల వ్యవస్థ ఏర్పడగా కార్యాలయాల నిర్మాణా లకు అప్పట్లోనే శ్రీకారం చుట్టారు. అప్పుడు నిర్మించిన తహశీల్దారు కార్యాలయ భవనం మరమ్మతులకు నోచుకోలేదు. దీంతో భవనం దెబ్బతిని శ్లాబు పెచ్చులు పెచ్చులుగా ఊడి కూలేందుకు సిద్ధంగా ఉంది. దాంతో రికార్డులతో పాటు విఆర్‌ఓలు కూర్చొనే రూము శ్లాబు దెబ్బతిని ఊడిపడే విధంగా ప్రమాదభరితంగా మారింది. దాంతో విఆర్‌ఓలు

పెచ్చులూడిన తహశీల్దార్ కార్యాలయం పైకప్పు

ఎప్పుడు ఏమి ప్రమాదం జరుగుతుందోనని బిక్కుబిక్కుమంటూ విధులు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో గురువారం శ్లాబు పెచ్చులు ఊడి బల్లమీద పడ్డాయి. ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. ఇదిలా ఉండగా వర్షం పడినప్పుడు గదులన్నీ కారుతున్నాయి. దాంతో రికార్డులు తడవకుండా భద్రపరచడానికి సిబ్బంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దాంతో పాటు వివిధ గ్రామాల నుంచి రైతులు, ప్రజలు వివిధ పనులకు సంబంధించి తహశీల్దార్ కార్యాలయానికి వస్తారు. దెబ్బతిన్న శ్లాబు ఎక్కడ ఊడిపడుతుందోనని రైతులు, ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం నిధులు కేటాయించి తహశీల్దారు కార్యాలయానికి మరమ్మతులు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## ఒకే సీజన్‌లో మూడు సార్లు పంట నష్టం

(మొదటిపేజీ తరువాయి)

మిర్చి రంగు మారతాయి. ధరలు తగ్గుతాయి. ఇలా ఎంత నష్టమనేది తేల్చలేనిది. కంది పూత రాలిపోయింది. కాయలు వస్తాయా? లేదా? అన్నదీ సంశయనంగానే మారింది. ఇదే సీజన్‌లో గతంలో చూస్తే అక్టోబరులో కురిసిన భారీ వర్షాలకు జిల్లాలో 9,252 హెక్టార్లలో పంటలు దెబ్బతిన్నట్లు తేల్చారు. 8,429 మంది రైతులు బాధితులుగా తేలారు. అయితే ఈ నష్టం చాలా ఉన్నప్పటికీ ప్రభుత్వ ఆదేశాలతో పూర్తిగా పోయిన పంటలనే నష్టం కింద పరిగణించారు. ఇటీవల వచ్చిన ఫెంగల్ తుపాను వల్ల కురిసిన వర్షాలకూ 11,187 హెక్టార్లలో పంటలు దెబ్బతిన్నాయి. ఇలా ఒకే సీజన్‌లో మూడు సార్లు పంటలు నీటమునిగాయి. రైతులు కుదేలయ్యారు. పెట్టుబడులు నీళ్ల పాలయ్యాయి. అన్ని రకాల పంటలకు బీమా కట్టించారు. సవాలక్ష నిబంధనలతో రైతులకు ఎంత మేరకు పరిహారం అందుతుందనేదీ ప్రశ్నార్థకంగా మారింది. రైతులను ఆదుకునే చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది.

## బోధన లేక..చదువు సాగక..

(మొదటిపేజీ తరువాయి)

3వ తరగతి నుంచి 7వ తరగతి వరకు మాత్రమే బోధించాల్సి ఉంది. ఆ పైన 8, 9, 10వ తరగతులకు పోస్టు గ్రాడ్యుయేట్స్ మాత్రమే బోధించారు. ప్రభుత్వం పిజి స్థాయి ఉపాధ్యాయులను నియమించలేదు. టిజిటిలతో పిజి స్థాయిలో బోధన కొనసాగిస్తోంది. దానికి అదనంగా చెల్లించాల్సిన పైకం కూడా చెల్లించడం లేదు. 8, 9, 10వ తరగతులు కూడా విద్యాబోధనలో టిజిటిలే పనిచేస్తున్నారు.

మార్కాపురం డివిజన్‌లో గిద్దలూరులో బాలుర, బాలికల గిరిజన గురుకుల పాఠశాలలు నిర్వహణలో ఉన్నాయి. మార్కాపురంలో బాలికల పాఠశాల ఒకటి, పెద్దదోర్నాలలో బాలికల పాఠశాల ఒకటి ఉంది. మార్కాపురం పట్టణంలో ఎనిమిది మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. ప్రిన్సిపల్ నాగమల్లేశ్వరితో పాటు సీనియర్ అసిస్టెంట్ ఒకరు మాత్రమే రెగ్యులర్ ఉద్యోగులుగా ఉన్నారు. మిగిలిన వారంతా ఔట్‌సోర్సింగ్‌లో కొనసాగుతున్న వారే. మార్కాపురంలోని గిరిజన గురుకుల పాఠశాలలో 300 మంది బాలికలు విద్యనభ్యసిస్తున్నారు. ఔట్ సోర్సింగ్ సిబ్బంది సమ్మెలో కొనసాగుతున్నందున చదువులకు బ్రేక్ పడింది. ఇందులో పదో తరగతి విద్యార్థులు కూడా ఉన్నారు. పాఠాలు బోధించేవారు లేక తరగతుల నిర్వహణ నిలిచిపోవడంతో వచ్చే పరీక్షల్లో ఉత్తీర్ణత ఎలా అనేది సందిగ్ధమే. విద్యార్థులకు సకాలంలో ఆహారం అందించడం.. తరగతి గదులల్లో కూర్చోబెట్టడం తప్ప చదువులు సాగడం లేదు. నెలన్నర కాలంగా ఇదే విధంగా కొనసాగుతున్నా ప్రభుత్వం నుండి స్పందన లేకపోయింది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించకపోతే గిరిజన బిడ్డల ఉన్నత చదువులకూ బ్రేక్ పడినట్లేనని విద్యార్థుల తల్లిదండ్రుల్లో ఆందోళన నెలకొంది.

డ్రోన్ కెమెరాను పరిశీలిస్తున్న ఎస్ఐ, సిబ్బంది

## పోలీస్ స్టేషన్‌కు డ్రోన్ కెమెరా బహూకరణ

**ప్రజాశక్తి-శింగరాయకొండ**

శింగరాయకొండ పోలీస్ స్టేషన్‌కు డ్రోన్ కెమెరాను బహుకరించడంతో ఆ కెమెరాను శనివారం రాత్రి ఎస్ఐ బి మహేంద్ర ఆధ్వర్యంలో పరిశీలించారు. జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్, డిఎస్పి రాయపాటి శ్రీనివాసరావు, సీఐ సీహెచ్ హజరత్తయ్య సూచనల మేరకు కనుమళ్ల గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు భైరపునేని మోహన్‌రావు ఈ డ్రోన్ కెమెరాను అందజేశారు. వీరి వెంట ఏఎస్ఐ షేక్ మహబూబ్‌బాషా తదితరులు ఉన్నారు.

## విద్యుత్ ఛార్జీల పెంపు పాపం జగన్‌దే: టీడీపీ

**ప్రజాశక్తి-సంతనూతలపాడు**

గత వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు చార్జీలు పెంచి, ప్రతిపక్షంలోకి మారగానే విద్యుత్ భారాలను వెంటనే తగ్గించాలని, ధర్నాలు చేయడం ప్రజలను మోసం చేయడమేనని మండల టీడీపీ పేర్కొంది. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు పాల్గొని మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ గత వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు అనేక రూపాల్లో ప్రజలపై వేసిన భారాల వల్లే విద్యుత్ ఛార్జీలను పెంచవలసి వచ్చిందన్నారు. వైసీపీ వారి వైఖరి దొంగే దొంగ అన్న చందంగా ఉందన్నారు. ఈ విషయాలను ప్రజలు గమనించాలని కోరారు. సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి టి నరసింహారావు గ్రామ అధ్యక్షుడు బొడ్డు శంకర్ నాయకులు ముప్పరాజు శ్రీనివాసరావు మందాడి వెంకటేశ్వర్లు ఎం నారాయణస్వామి చౌదరి చెరుకూరి బోస్ తదితరులు పాల్గొన్నారు.

## 'యువనేస్తం' సేవలు అభినందనీయం: కలెక్టర్

**ప్రజాశక్తి-శింగరాయకొండ**

అభినందిస్తున్న కలెక్టర్ అన్సారియా

సింగరాయకొండకు చెందిన యువనేస్తం ఫౌండేషన్ చైర్మన్ అంకేపల్లి బంగారుబాబు చేస్తున్న సేవలు అభినందనీయమని జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా అన్నారు. శనివారం యువనేస్తం ఫౌండేషన్ చైర్మన్ అంకేపల్లి బంగారుబాబు బృందం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్‌ను కలిశారు. ఫౌండేషన్ సేవల గురించి ఏర్పాటు చేసిన బుక్‌లెట్‌ను కలెక్టర్ పరిశీలించారు. ఇప్పటివరకు 150కి పైగా అనాథ శవాలకు అంత్యక్రియలు చేసిన ఫొటోలను పరిశీలించి ఇలాంటి సేవలు చేసినందుకు ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి సేవలు చేయటం ద్వారా ప్రజల్లో ఎంతో మంచిపేరు వస్తుందని అన్నారు. యువనేస్తం ఫౌండేషన్ బృందాన్ని ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.

## మండల అభివృద్ధిపై సమీక్ష

**ప్రజాశక్తి-చీమకుర్తి**

స్థానిక మండల పరిషత్ కార్యాలయం మీటింగ్ హాలులో జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం వివిధ శాఖల సమీక్షలతోనే ముగిసింది. శనివారం జరిగిన సమావేశానికి ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు తమ గ్రామాలలో విద్యుత్ సమస్యలు వివరించారు. అధికారులు తమ శాఖల పనితీరును వివరించారు. ఎలాంటి అభివద్ధి పనుల ఆమోదం లేకుండానే సర్వసభ్య సమావేశం ముగిసింది. కార్యక్రమంలో జడ్పిటిసి వేమా శ్రీనివాసరావు కెవి పాలెం బ్రిడ్జి నిర్మాణంపై ఎన్ఎస్పి అధికారులతో సమీక్షించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాఘవేంద్ర, ఈఓఆర్‌డి అనిత, వైస్ ఎంపీపీ శ్రీనివాసరావు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## గోకులం షెడ్ల నిర్మాణం వేగవంతం చేయాలి

**ప్రజాశక్తి-నాగులుప్పలపాడు:** మండలంలో మంజూరైన గోకులం షెడ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని డుమా పీడీ జోసఫ్‌కుమార్ తెలిపారు. శనివారం మండలంలోని చేకూరపాడు, మద్దిరాలపాడు తదితర గ్రామాల్లో గోకులం షెడ్ల నిర్మాణాన్ని పరిశీలించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడు తూ గోకులం షెడ్ల నిర్మాణాలను వేగవంతం చేసి వచ్చే నెల 10వ తేదీ నాటికి పూర్తి చేయాలని అన్నారు. గ్రామాల్లో రైతువారి కుంటలు, పైపు, నీటి సేకరణ నిర్మాణం తదితర పనుల పురోభివృద్ధిపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఏపీడీలు వెంకటస్వామి, సుబ్బారావు, ఏపిఓ రవిబాబు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## క్రీస్తు బోధనలు అనుసరణీయం: బూచేపల్లి

**ప్రజాశక్తి-చీమకుర్తి**

కేక్ కట్ చేస్తున్న దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి

ఏసుక్రీస్తు బోధనలు అందరికీ అనుసరణీయమని దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక క్రిస్టియన్ పాలెంలో వైఎస్ భారతి సేవా సమితి ఆధ్వర్యంలో క్రిస్మస్ సందర్భంగా ఏర్పాటు చేసిన పాట కచ్చేరి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి పాల్గొని కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో వైఎస్ భారతి సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షురాలు పాటిబండ్ల రాజ సులోచన, జడ్పిటిసి వేమా శ్రీనివాసరావు, కౌన్సిలర్ పాడిబండ్ల గంగయ్య, వైసీపీ మండల నాయకులు చిన్నపరెడ్డి, మస్తాన్‌రెడ్డి, మాజీ జెడ్పిటిసి గంగిరెడ్డి ఓబుల్‌రెడ్డి, మునిసిపల్ కోఆప్షన్ సభ్యులు ఎస్కే బాషా, పాలడుగు సుబ్బారావు, మాజీ కౌన్సిలర్ పాడిబండ్ల శారద, దానమ్మ, యువరాజు, ఆదాము, పాల్గొన్నారు.

ప్రకటన

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, అద్దంకి

**O.S.No: 69/2021**

Between :

ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్, కోలలపూడి బ్రాంచ్, మార్టూరు మండలం, రిప్రెజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్ ...... వాది

Vs

1) గడ్డాల నాగేశ్వరరావు & 8 మంది...ప్రతివాదులు

**To**

1)గాలి సునంద W/o లేట్ లాజర్ (7వ ప్రతివాది)
2)గాలి బెంజిమెన్ S/o లేట్ లాజర్ (8వ ప్రతివాది)
3)గాలి రూబెన్ S/o లేట్ లాజర్(9వ ప్రతివాది)
ప్రతివాదులు 7 to 9 రెసిడెంట్ ఆఫ్ కోలలపూడి (గ్రామం) మార్టూరు (మండలం), బాపట్ల (జిల్లా) అద్దంకి డి.ఎం.సి

పై నంబరు దావాలో మీకు ఎన్నిసార్లు దావా సమన్లు పై కోర్టు వారు పంపినను తీసుకోకుండా ఇబ్బంది కలుగజేయుచున్నందున ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు ఈ దావా సమన్లు జారీ అగునట్లుగా పై కోర్టు వారు ఉత్తర్వులు ఇచ్చినారు. మీకేమైనా అభ్యంతరములు ఉన్న యెడల తేది : 09-01-2025న ఉదయం 10.30 గంటలకు పై కోర్టు నందు మీరు గానీ, మీ తరఫు వకీలు గానీ హాజరై తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని తెలుసుకునేది.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

వాయిదా తేది :09-01-2025

అద్దంకి

తేది: 28-12-2024

ఇట్లు

నాదెండ్ల హరిబాబు

వాది తరుపు న్యాయవాది,

అద్దంకి

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

**O.S.No : 97/2020**

విజయ బ్యాంక్ ( ప్రస్తుతము బ్యాంక్ ఆఫ్ బరోడ) బేస్తవారిపేట, రిప్రెజెంటెడ్ బై ఇట్స్ మేనేజర్ ..వాది

వర్సస్

చింత లక్ష్మమ్మమ్మ మరి ఇద్దరు ....ప్రతివాదులు

**To**

ప్రతివాదుల చిరునామా

**1.** చింత లక్ష్మమ్మమ్మ మరి ఇద్దరుభర్త యవ్వాసు,**(D1)** వయస్సు 73 సం.లు,సలకలవీడు గ్రామం, బేస్తవారిపేట మండలం, ప్రకాశం జిల్లా.
**2.** చింత చిరంజీవి తండ్రి సామ్మేల్,**(D2)** వయస్సు 31 సం.లు, సలకలవీడు గ్రామం, బేస్తవారిపేట మండలం, ప్రకాశం జిల్లా.
**3.** చింత మరియమ్మ తండ్రి యవ్వాసు,**(D3)** వయస్సు 31 సం.లు, సలకలవీడు గ్రామం, బేస్తవారిపేట మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలోని వాది దావా పరిహార నిమిత్తము దావా దాఖలు చేసి మీకు దావా సమన్లు అనేక పర్యాయములు పంపగా తిరస్కరించుచున్నందున పేపరు ప్రకటన ద్వారా దావా సమన్లు జారీ అగుటకు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. మీ సమన్లు నిమిత్తం వాయిదా 31-12-2024 వ తేదీన యుండియున్నది. సదరు తేదీన ఉదయం 10:30 ని.లకు శ్రీ కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, లేదా మీ వకీలు గారి ద్వారా గాని శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించేదరని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు

తేదీ : 28-12-2024

ఇట్లు

శ్రీమతి కాల్వ సత్య సులోచన

వాది తరుపు అడ్వకేట్,

గిద్దలూరు, ప్రకాశం జిల్లా.

సెల్ నెం : 9490040889

# ప్రమాదకరంగా బ్రిడ్జిలు

**ప్రజాశక్తి-చీమకుర్తి**

మండలంలోని సాగర్ కాలువపై నిర్మించిన పలు బ్రిడ్జిలు ప్రమాద కరంగా మారాయి. బ్రిడ్జిపై ప్రయాణం చేయాలంటే ప్రయాణికులు భయపడుతున్నారు. చీమకుర్తి కె.వి పాలెం రహదారిలో సాగర్ కాల్వపై 50 ఏళ్ల క్రితం నిర్మించిన బ్రిడ్జి శిథిలావస్థకు చేరింది. బ్రిడ్జి రెండు వైపులా రైలింగ్లు ఊడిపోయి ప్రమాద భరితంగా మారాయి. ఈ బ్రిడ్జి గుండా దాదాపు పది గ్రామాల ప్రజలు, వాహనాలు, కందుకూరు కొండెపి నియోజకవర్గాల గ్రామాలు రాకపోకలు సాగిస్తుంటారు. బ్రిడ్జి పైగా సుబాబుల ట్రాక్టర్లు, గ్రానైట్ వాహనాలు రాకపోకలు సాగిస్తున్నారు. దాదాపు 50 టన్నుల బరువు ఉన్న పెద్ద వాహనాలు కూడా తిరుగుతుంటాయి. బ్రిడ్జి నాగార్జున సాగర్ కాలువ నిర్మాణ సమయంలో కట్టినది కావడంతో పూర్తిస్థాయిగా శిథిలావస్థకు చేరింది. రైలింగ్లు విరిగిపోవడంతో గతంలో పలుమార్లు వాహనాలు కాలువలో దూకిన సంగతి తెలిసిందే. ఈ బ్రిడ్జిని పునర్నిర్మించాలని గత ప్రభుత్వ హయాంలో నాయకులు హడావిడి చేశారు. ఎస్టిమేషన్లకు ప్రతిపాదనలు కూడా పంపారు. అయినా ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా మారింది.

ప్రమాదకరంగా కేవీ పాలెం బ్రిడ్జి

శిథిలావస్థకు చేరిన పడమర బైపాస్ బ్రిడ్జి

స్థానిక పడమర బైపాస్ జంక్షన్ సెంటర్లో పాత బ్రిడ్జి కూడా నాగార్జునసాగర్ కట్టే సమయంలోనే కట్టినది కావడంతో ఈ బ్రిడ్జి రైలింగ్ కూడా ఊడిపోయి రోడ్డు లెవల్కు వచ్చింది. సాగర్ కాలువలో నీళ్లు చాలా లోతుగా ఉధృతంగా ప్రవహిస్తుంటాయి. ఈ బరువున్న గ్రానైట్ రాళ్లతో నిత్యం ట్రాలీలు, వేలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. బ్రిడ్జిపై రైలింగులు ఊడిపోయి ఉండటంతో, రోడ్డు లెవల్కు బ్రిడ్జి ఉండటంతో వాహనాలు కాలువలోకి దూకే ప్రమాదం ఉంది. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకొని కేవీ పాలెం బ్రిడ్జి మరియు పడమర బైపాస్ జంక్షన్ బ్రిడ్జిల స్థానంలో తిరిగి నిర్మించాలని పలువురు కోరుతున్నారు.

# ప్రజలపై విద్యుత్ భారం జగన్ పుణ్యమే

**టీడీపీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు**

**ప్రజాశక్తి -రేపల్లె**

ప్రజలపై విద్యుత్ ట్రూఅప్ చార్జీల పేరుతో భారం మోపింది జగన్మోహన్ రెడ్డి అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు విమర్శించారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలు పెంచిందని వైసీపీ శ్రేణులు ఆందోళనలు చేయటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు. గతంలో వైసిపి చేసిన పాపం వలన ప్రజలపై విద్యుత్ భారం పడిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అనగాని శివప్రసాద్, పట్టణ అధ్యక్షుడు జివి రామారావు, వెనిగళ్ళ సుబ్రహ్మణ్యం, కొక్కిలిగడ్డ వెంకటేశ్వరరావు, అనగాని వ్యక్తిగత సహా యకులు ధర్మతేజ, జీవి నాగేశ్వరరావు, రవి, సూర్య రాజు పాల్గొన్నారు.

జగన్మోహన్ రెడ్డి దురాశతోనే రాష్ట్ర ప్రజలపై విద్యుత్ భారం పడిందని జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు రాసంశెట్టి మహేష్ వ్యాఖ్యానించారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జగన్మోహన్ రెడ్డి చర్యలను విమర్శించారు. కూటమి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలు పెంచిందని వైసిపి నాయకులు నిరసన కార్యక్రమాలు చేయటం సిగ్గుచేటు అన్నారు. రాష్ట్రంలో ఐదు సంవత్సరాలు అధికారంలో ఉన్న జగన్మోహన్ రెడ్డి పది సార్లు విద్యుత్ చార్జీలు పెంచారని గుర్తు చేశారు. అబద్ధాలు, అన్యాయాలు, అక్రమాలతో ఐదు సంవత్సరాలు అత్యంత విలాసవంతమైన జీవితాన్ని గడిపిన మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మాట నెరవేర్చడం లేదని మాట్లాడటం సిగ్గుచేటు అన్నారు. ప్రజలు ఇచ్చిన ప్రతిపక్ష పాత్ర పోషించాలి కానీ పరువు పోగొట్టుకునే పనులు చేయవద్దని హితవు పలికారు. ఇకనైనా రోడ్లపై అబద్ధపు ప్రచారాలు చేయటం మానుకొని హుందాగా వ్యవహరించాలని సూచించారు. ప్రజలు గమనిస్తున్నారని తగిన సమయంలో బుద్ధి చెప్తారని హెచ్చరించారు.

మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

# నిందితులను శిక్షించాలని నిరసన

**ప్రజాశక్తి-పర్చూరు**

అన్నమయ్య జిల్లా, గాలివీడు మండల ఎంపిడీవో జవహర్ బాబుపై దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎంపిడీవో వి.ప్రద్యుమ్న కుమార్ అన్నారు. శనివారం స్థానిక ఎంపిడీవో కార్యాలయం వద్ద కార్యాలయ సిబ్బంది నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపిడీవో మాట్లాడుతూ కార్యాలయంలో చొరబడి ఒక అధికారిపై దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. ఇలాంటి చర్యలు జరగకుండా ప్రతిఒక్కరూ ఖండించాలని చెప్పారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా గట్టి చర్యలు చేపట్టాలని సూచించారు. నిరసన కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ నారాయణరావు, జూనియర్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు, ఏ.పి.ఎం రామకృష్ణ, వెలుగు కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

పర్చూరులో నిరసన వ్యక్తం చేస్తున్న అధికారులు

**కొండపి:** అన్నమయ్య జిల్లా, గాలివీడు ఎంపిడీఓపై జరిగిన దాడిని ఖండిస్తున్నట్లు కొండపి ఎంపిడీవో రామాంజనేయులు అన్నారు. శనివారం దాడిని నిరసిస్తూ మండల ప్రజాపరిషత్ కార్యాలయం ఎదుట సిబ్బందితో కలిసి ఆయన నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. దౌర్జన్యానికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కొండపిలో నిరసన తెలుపుతున్న సిబ్బంది

## రెండో రోజు కొనసాగిన త్రిసభ్య కమిటీ విచారణ

**ప్రజాశక్తి-సింగరాయకొండ**

సింగరాయకొండ గ్రామ పంచాయతీలో జరిగిన అక్రమాలపై త్రిసభ్య కమిటీ విచారణ శనివారం కూడా కొనసాగింది. మెప్మా పీడీ రవికుమార్, జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయం ఏవో రాజేంద్రప్రసాద్, జిల్లా ఆడిటర్ కార్యాలయం అధికారి రమేష్ ఆధ్వర్యంలో విచారణ కొనసాగింది. అప్పటి కార్యదర్శులుగా పని చేసిన సింగ రాజు మారుతీరావు, ఇటీవల కాలంలో పనిచేసిన రామ కోటయ్యతోపాటు జూనియర్ అసిస్టెంట్గా గతంలో పని చేసిన శైలజను అధికారులు పిలిచి విచారించారు. సర్పంచ్ తాటిపర్తి వనజ కూడా వచ్చి గతంలో జరిగిన విషయాలకు సంబంధించి కొన్ని డాక్యుమెంట్లను అప్పగించారు. త్రిసభ్య కమిటీ బృందం గతంలో జరిగిన విషయాలతో పాటు ఫిర్యాదు చేసిన వారి వివరాలను సేకరించడం జరిగింది. అయితే విచారణ చేస్తున్న త్రిసభ్య కమిటీ ముందుకు గతంలో పనిచేసి సస్పెండ్ అయిన జూనియర్ అసిస్టెంట్ విజయ్ కృష్ణ హాజరు కాకపోవటం చర్చనీయాంశంగా మారింది.

## 30న జాబ్‌మేళా

**ప్రజాశక్తి-అద్దంకి**

నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఉపాధి కార్యాలయం, సీడాప్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 30న సాయిబాబా ఐ.టి.ఐ. కళాశాలలో జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి పి.ప్రణయ్ తెలియచేశారు. ఈ జాబ్ మేళాకు హెటిరో ల్యాబ్స్, రవి లీల గ్రానైట్స్, కోల్గేట్, ఎన్ఎస్ఎస్ ఇన్వమేట్స్ కంపెనీలు హాజరవుతున్నాయన్నారు. 100కి పైగా ఖాళీలు ఉన్నాయని, జీతం వారి విద్యార్హతను బట్టి సుమారు రూ.12 వేల నుంచి రూ.20 వేలు వరకు ఉంటుందన్నారు. ఈ జాబ్ మేళాకు టెన్త్ నుంచి డిగ్రీ వరకు చదువుకున్న 30 ఏళ్లలోపు వయసు గల నిరుద్యోగ యువతీ యువకులు బయోడేటా, ఆధార్ కార్డు, పాస్‌పోర్ట్ ఫోటోలతో నేరుగా ఇంటర్వ్యూకు హాజరు కావాలన్నారు. వివరాలకు 9542970871 నెంబరులో సంప్రదించాలన్నారు.

## నరసింహారావుకు ఘన నివాళి

**ప్రజాశక్తి-పంగులూరు**

అనారోగ్యంతో మృతి చెందిన గణిత ఉపాధ్యాయుడు తోట వెంకట నరసింహారావుకు పంగులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు శనివారం ఘన నివాళులర్పించారు. పాఠశాల ప్రార్థన సమయంలో నివాళులర్పిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా శనివారం జరిగిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు కొప్పోలు రమాదేవి మాట్లాడుతూ నరసింహారావు నిబద్ధత కలిగిన ఉపాధ్యాయుడని, విద్యార్థుల భవితవ్యం కోసం కష్టపడి పనిచేసేవారని ఆమె కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీగిరి శ్రీనివాసరావు, దుర్గా వరప్రసాద్ రావు, శాంతి, ఉమాదేవి, తదితరులు మాట్లాడారు.

## పంటల పరిశీలన

**ప్రజాశక్తి-కొండపి**

కొండపి మండలంలో వర్షాల కారణంగా దెబ్బతిన్న పంటలను మండల వ్యవసాయాధికారి డి.విజయ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ మినుము పంటలో బూడిద తెగులు గుర్తించడం జరిగిందన్నారు. ఈ బూడిద తెగులు గాలిలో తేమ ఎక్కువగా ఉన్నప్పుడు విత్తిన 30-35 రోజులలో వ్యాపిస్తుందని, ముదురు ఆకులపైన బూడిద రూపంలో చిన్న చిన్న మచ్చలుగా ఏర్పడి క్రమేపీ పెద్దవై ఆకుల పైభాగాన, క్రింది భాగాన మరియు కొమ్మలు కాయలకు వ్యాపిస్తుందన్నారు. దీని నివారణకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు టి.వెంకట నారాయణ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అశోక్ బాబు పరామర్శ

**ప్రజాశక్తి-వేమూరు**

వేమూరు నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త వరికూటి అశోక్ బాబు శనివారం అనారోగ్యంతో బాధపడుతున్న కార్యకర్త శ్రీరాములు కుమారుడు గోడుగు ప్రకాష్ని, సువర్ణరాజు సతీమణి మేరీ కమలను పరామర్శించారు. ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అశోక్ బాబుతో కోగంటి లవకుమార్, దున్నా మేరిష్ బాబు, దోప్పలపూడి జ్యోతి బాబు, జిగిని బాబు, గుమ్మడి దానియేలు తదితరులు ఉన్నారు.

## మనస్తాపంతో యువకుడు ఆత్మహత్య

**ప్రజాశక్తి-వేటపాలెం**

మనస్తాపంతో యువకుడు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన శనివారం నీలకంఠపురం శారదా కాలనీలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. పింజల నాగార్జున (31)కు మూడేళ్ల క్రితం వివాహం జరిగింది. ఇంట్లో మనస్పర్థల కారణంగా ఒకటిన్నర సంవత్సరం క్రితం భార్య పుట్టింటికి వెళ్లిపోయింది. దీంతో మానసికంగా క్షోభకు గురయ్యాడు. తల్లిదండ్రులు నాగార్జునకు గుంటూరు మానస వైద్యశాలలో చికిత్స అందిస్తున్నారు. నిద్రలేమితో బాధపడుతూ ఉన్నాడు. ఎప్పటి మాదిరిగానే తల్లిదండ్రులు హాల్లో నిద్రిస్తుండగా బెడ్రూంలో ఫ్యానుకు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్ఐ మీసాల వెంకటేశ్వర్లు తెలిపారు.

ప్రమాద స్థలంలో క్షతగాత్రులు

## లారీని ఢీకొన్న బైక్

**ఒకరు మృతి.. మరొకరికి తీవ్ర గాయాలు**

**ప్రజాశక్తి-బల్లికురవ**

ఆగి ఉన్న గ్రానైట్ లారీని వెనుక వైపు నుంచి ద్విచక్ర వాహనం ఢీకొనడంతో ఒకరు మృతి చెందగా మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. శనివారం రాత్రి బల్లికురవ-సంత మాగులూరు రహదారిలో స్థానిక ఎస్సార్ గ్రానైట్ క్వారీ ఎదురుగా ఈ ప్రమాదం జరిగింది. తమిళనాడుకు చెందిన వెంకటేష్(40) సంఘటన స్థలంలో మృతి చెందగా, అనంతపూర్‌కు చెందిన వివేకానంద రెడ్డికి తీవ్ర గాయాలయ్యాయి. వీరిద్దరూ స్థానికంగా ఉన్న ఒక గ్రానైట్ క్వారీలో పనిచేస్తున్నారు.

పోలీసులు స్వాధీనం చేసుకున్న మద్యం బాటిళ్లు

## 492 మద్యం బాటిళ్లు స్వాధీనం

**ప్రజాశక్తి-పెద్దదోర్నాల**

మండలంలోని పెద్దబొమ్మలాపురం గ్రామంలో బెల్టు షాపు నిర్వహిస్తున్నారన్న పక్కా సమాచారంతో దాడులు నిర్వహించినట్లు ఎస్సై మహేష్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఈ దాడుల్లో బెల్టు షాపు నిర్వహిస్తున్న కంచర్ల చెన్నకేశవులు వద్ద నుంచి 480 క్వార్టర్ బాటిళ్ల మద్యంతో పాటు 12 బీర్లు స్వాధీనం చేసుకొని అతనిని అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. కేసు రిజిస్టర్ చేసి మార్కాపురం కోర్టులో హాజరు పరచగా రిమాండ్ విధించినట్లు చెప్పారు.

## తమిళనాడు వాసి మృతి

**ప్రజాశక్తి-కొండపి**

కొండపిలోని ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో శనివారం గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడు. స్థానికులు అందించిన సమాచారం మేరకు పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతుని వివరాలు సేకరిస్తున్నారు. తమిళనాడు చెందిన వ్యక్తిగా గుర్తించారు. మృతుడి ఫోనులో ఉన్న నెంబర్ల ఆధారంగా కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి వివరాలు తెలుసుకున్నారు. ఈయన కామేపల్లి గ్రామంలో ఓ రెస్టారెంట్లో పనిచేస్తున్నాడని, అనారోగ్యంతో శనివారం కొండపిలోని వైద్యశాలకు వచ్చారు. అక్కడ వైద్యులు లేకపోవడంతో సిబ్బంది ఇంజక్షన్ వేసి పంపించారు. అక్కడినుంచి అతను ఆర్టీసీ డిపో ప్రాంగణంలోకి రాగానే పడిపోయాడు. స్థానికులు వెంటనే పోలీసులకు తెలియజేయడంతో ఎస్ఐ ప్రేమ్ కుమార్ డిపో వద్దకు చేరుకొని వైద్యులను పిలిపించి పరీక్షించారు. అప్పటికే మృతి చెందినట్లుగా వైద్యులు ధ్రువీకరించారు. కుటుంబ సభ్యులు వచ్చేవరకు కొండపిలోని సీహెచ్‌సీలోని మార్చురీలో ఉంచనున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# 30న నిరసనను జయప్రదం చేయాలి

**ప్రజాశక్తి-భట్టిప్రోలు**

భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌పై రాజ్యసభలో అవమానకరమైన వ్యాఖ్యలు చేసిన హోంశాఖ మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 30న దేశవ్యాప్తంగా వామపక్షాల పార్టీలు నిర్వహించ తలపెట్టిన నిరసన కార్యక్రమంలో భాగంగా భట్టిప్రోలులో జరిగే నిరసన కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సిపిఐ, సిపిఎం నాయకులు బండారు శ్రీనివాసరావు, మురుగుడు సత్యనారాయణ పిలుపునిచ్చారు. శనివారం సాయంత్రం స్థానిక సిపిఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పట్ల అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. 30వ తేదీ సాయంత్రం నిర్వహించ తలపెట్టిన నిరసన కార్యక్రమంలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని శ్రీనివాసరావు, సత్యనారాయణలు కోరారు. ఈ సమావేశంలో సిపియం నాయకులు పి.మనోజ్, సిపిఐ నాయకులు పి.నాగాంజనేయులు, గొట్టుముక్కల బాలాజీ, వి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

భట్టిప్రోలులో మాట్లాడుతున్న సిపిఎం, సిపిఐ నేతలు

చెరుకుపల్లిలో మాట్లాడుతున్న నాయకులు

**చెరుకుపల్లి:** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌పై పార్లమెంటు సాక్షిగా అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని కోరుతూ దేశ వ్యాప్తంగా వచ్చిన పిలుపుమేరకు చెరుకుపల్లిలో తలపెట్టిన నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిపిఐ రాష్ట్ర సమితి నాయకులు సిపిఐ ఎంఎల్ నాయకులు, గొట్టిముక్కల బాలాజీ, మర్రివాడ వెంకటరావులు పిలుపునిచ్చారు. చెరుకుపల్లిలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. చెరుకుపల్లి మండల కేంద్రంలో 30వ తేదీన నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని దీనిలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో నాయకులు కౌతరపు రామకృష్ణ, దొంతు శ్రీనివాసరావు, బండారు శ్రీనివాసరావు, కే వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

డ్రోన్ కెమెరాను అందజేస్తున్న జయంతిబాబు

## డ్రోన్ కెమెరాలతో నేరాల నియంత్రణ

### జిల్లా ఎస్‌పి దామోదర్

**ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్, టంగుటూరు**

నేరాల నియంత్రణకు డ్రోన్ కెమెరాలు సహాయపడతాయని జిల్లా ఎస్‌పి ఏఆర్ దామోదర్ అన్నారు. శనివారం ఒంగోలులోని జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రముఖ పారిశ్రామికవేత్త బెల్లం జయంతిబాబు ఎస్‌పి, టంగుటూరు ఎస్‌ఐ నాగమల్లేశ్వర రావులకు డ్రోన్ కెమెరాను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ టంగుటూరు పీఎస్ పరిధిలో లా అండ్ ఆర్డర్ కాపాడుట, నేరాలు, ట్రాఫిక్ నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాలపై నిఘా, విపత్తు నిర్వహణ, ఇతర పోలీసింగ్ అవసరాల కొరకు ఉపయోగ పడుతుందన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని స్మార్ట్ పోలీసింగ్ విధానంతో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. సామాజిక బాధ్యతతో, సేవా స్ఫూర్తితో డ్రోన్‌ను బహూకరించడం అభినందనీయమని జిల్లా ఎస్పీ పోలీస్ శాఖ తరుపున బెల్లం జయంతి బాబుకు కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, ఒంగోలు సబ్ డివిజన్ డీఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, మార్కాపురం డీఎస్పీ నాగరాజు, సింగరాయకొండ సిఐ హాజరత్తయ్య, టంగుటూరు ఎస్ఐ నాగమల్లేశ్వరరావు, టంగుటూరు మాజీ ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ఆమంచికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

## ఘనంగా ఆమంచి జన్మదిన వేడుకలు

**ప్రజాశక్తి-వేటపాలెం**

చీరాల మాజీ ఎమ్మెల్యే, బాపట్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆమంచి కృష్ణమోహన్ పుట్టినరోజు సందర్భంగా శనివారం ఆయన స్వగృహంలో సందడి నెలకొంది. కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరై కేకు కటింగ్ చేయించి శుభాకాంక్షలు తెలియజేశారు. శాలువా కప్పి బొకేలు అందించి పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో వేటపాలెం క్యాష్యు మ్యానుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఊటుకూరు వెంకట నాగ శ్రీనివాసరావు, పద్మనాభుని బద్రీనాథ్, చీరాల ఏఎంసీ మాజీ చైర్మన్ మార్పు గ్రగోరి, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సాఫ్ట్‌బాల్ పోటీల్లో విద్యార్థి ప్రతిభ

**ప్రజాశక్తి-టంగుటూరు**

టంగుటూరు మండలంలోని మర్లపాడు ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి జి.కీర్తన రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ సబ్ జూనియర్స్ బాలికల విభాగంలో ఎంపిక అయ్యారు. డిసెంబరు 20వ తేదీ నుంచి 24వ తేదీ వరకు జమ్మూ అండ్ కాశ్మీర్‌లో జరిగిన నేషనల్ మీట్‌లో పాల్గొని రెండో స్థానం సాధించారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనపరచిన కీర్తనని పాఠశాల హెచ్‌ఎం కె.నరసరాజు, వ్యాయామ ఉపాధ్యాయురాలు పి.కౌసల్య, ఉపాధ్యాయులు అభినందించారు.

విద్యార్థిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

వార్షికోత్సవ వేడుకలలో పాల్గొన్న కళాశాల విద్యార్థులు

## ఘనంగా 'శ్రీ మేధావి' వార్షికోత్సవం

**ప్రజాశక్తి - చీరాల**

నృత్యం చేస్తున్న విద్యార్థులు

పట్టణంలోని స్థానిక పద్మశాలీయ కల్యాణ మండపంలో శనివారం శ్రీ మేధావి జూనియర్ కళాశాల 12వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ దుర్గాకుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి వారి ఉన్నత భవిష్యత్తే లక్ష్యంగా శ్రీ మేధావి కళాశాల అధ్యాపక బృందం పనిచేస్తుందన్నారు. గత 12 సంవత్సరాలుగా ఎందరో విద్యార్థులను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్ది వారిని అగ్రస్థానంలో నిలిపిన విద్యాసంస్థ శ్రీ మేధావి కళాశాల అన్నారు. విద్యార్థులకు తక్కువ ఫీజులతో నాణ్యమైన విద్యను అందిస్తున్నామన్నారు. ఇంటర్, ఎంసెట్ ఫలితాల్లో తమ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని తెలిపారు. అనంతరం విద్యార్థులు చేసిన నృత్యాలు, గ్రూపు డాన్సులు, పలు స్కిట్స్ ఎంతగానో అలరించాయి. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం సిబ్బంది పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**ప్రజాశక్తి-చుండూరు**

చుండూరు మండలంలోని అంబేద్కర్ నగర్ గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల, కళాశాలలో 1998-1999 పదో తరగతి పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. అలనాటి విద్యార్థులు అందరూ కలసి వారి యొక్క జ్ఞాపకాలను పంచుకుంటూ పూర్వ మధుర స్మృతులను నెమరు వేసుకున్నారు. వారు హాస్టల్లో గడిపిన మధుర క్షణాలను గుర్తు తెచ్చుకున్నారు. ఇప్పుడు ఇలా కలవడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. స్కూలులో విద్యార్థులను కలిసి స్కూలును సందర్శించి వాళ్ళ యొక్క తీపి జ్ఞాపకాలను పంచుకున్నారు.

## గ్రామాభివృద్ధిలో కార్యదర్శులే కీలకం

### డీపీవో ప్రభాకరరావు

**ప్రజాశక్తి-బాపట్ల**

మాట్లాడుతున్న డీపీవో ప్రభాకరరావు

గ్రామపంచాయతీల అభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శులు కీలకపాత్ర పోషించాలని బాపట్ల డీపీవో కేఎల్ ప్రభాకర రావు అన్నారు. శనివార బాపట్ల ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో జిల్లాలో 25 మండలాల పంచాయతీ కార్యదర్శులు, ఈవోపీఆర్డీలు, ఆర్డీలతో డీపీవో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీల్లో మౌలిక వసతులు కల్పనలో, ప్రజల అవసరాలు తీర్చడంలో, ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల అమలుకు కార్యదర్శులు కీలకంగా పనిచేయాలని ప్రభాకర్‌రావు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీరాజ్ శాఖలో అనేక ప్రతిష్టాత్మకమైన కార్యక్రమాలు చేపడుతుందని అందులో భాగంగా స్వర్ణ గ్రామ పంచాయతీ ద్వారా ఇంటి పన్ను, నీటి పన్నులు, చెత్త నుంచి సంపద తయారు చేసే కేంద్రాలను మెరుగుపరచడం, పారిశుధ్య కార్యక్రమాలకి పెద్ద పీట వేయాలన్నారు. స్వమిత్వ ద్వారా భూముల రీసర్వే, పల్లె పండుగ, విజిబుల్ పనుల పేరిట రానున్న సంక్రాంతి పండుగ లోపు రోడ్లు, భవనాలు లాంటి వివిధ అభివృద్ధి పనులను పూర్తి చేయాలని భావిస్తుందన్నారు. ఇలాంటి కార్యక్రమాలు అన్నింటిలో ప్రజా ప్రతినిధుల సమన్వయంతో పంచాయతీ కార్యదర్శులు పని చేయాలని అన్నారు. కార్యక్రమంలో చీరాల, బాపట్ల, రేపల్లె డీఎల్పీవోలు శివన్నారాయణ, పులి శరత్ బాబు, నరసింహారావు, కార్యదర్శులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డిప్యూటీ డీఈవో శ్రీనివాస రావు

## పాఠశాల అభివృద్ధికి ఎస్ఎంసీలు దోహదం

**ప్రజాశక్తి-బాపట్ల**

ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల అమలుకు పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు ప్రధాన భూమిక నిర్వహించాలని డిప్యూటీ డీఈవో శ్రీనివాసరావు అన్నారు. శనివారం పట్టణంలో ఎస్ఎంజి ప్రభుత్వ బాలికల పాఠశాలలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.పురుషోత్తం సూచనల మేరకు సమగ్ర శిక్ష సీఎంవో శ్రీనివాసులు రెడ్డి అధ్యక్షతన జరిగిన ఎంపిక చేసిన పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు, ఉపాధ్యాయుల జిల్లాస్థాయి ఒకరోజు శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పదిమంది జిల్లా రిసోర్స్ పర్సన్లు, ఎస్ఎంసి సభ్యులు విధులు, బాధ్యతలు పాఠశాల అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యంతో చేపట్టాల్సిన పలు కార్యక్రమాలపై ఆయన వివరించారు. ఇక్కడ శిక్షణ పొందిన సభ్యులు, మండల స్థాయిలో శిక్షణకు రిసోర్స్ పర్సన్లుగా వ్యవహరిస్తారని తెలిపారు. శిక్షణ పొందిన ఎస్ఎంసి సభ్యులు, ఉపాధ్యాయులకు అవగాహన, మరింత సమాచారం కోసం అవసరమైన పాఠశాల యాజమాన్య కమిటీ కరదీపికలు పంపిణీ చేశారు. మండల స్థాయి శిక్షణ ఈనెల31 నుంచి 2025 జనవరి 2 వరకు, పాఠశాల స్థానిక శిక్షణ జనవరి 3-నుండి 6- వరకు జరుగుతాయని తెలిపారు. శిక్షణ కార్యక్రమానికి రాష్ట్ర పరిశీలకులు హేమారావు, యాజమాన్య కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అక్రమార్కులపై చర్యలు తీసుకుంటాం..

- భూసమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు
- మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి

**ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్**

అర్హులకు న్యాయం, అక్రమార్కులపై చర్యలు తీసుకునేలా భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామాత్యులు డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి పునరుద్ఘాటించారు. శనివారం జరుగుమల్లి మండలం నందనవనంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియాతో కలిసి ఆయన పాల్గొన్నారు. స్థానికుల నుంచి అర్జీలు, ఫిర్యాదులను వారు స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 'మీ కోసం' కార్యక్రమాలలో వస్తున్న అర్జీలలో 70 శాతం వరకు రెవెన్యూకు సంబంధించినవే కావడంతో రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేకంగా ఈ సదస్సులను ప్రభుత్వం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వచ్చే నెల ఎనిమిదో తేదీ వరకు ఈ కార్యక్రమాలు ఉంటాయని, అవసరమైతే వీటిని పొడిగించే విషయాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తుందన్నారు. వారసత్వంగా వచ్చిన భూములు కలిగిన బలహీనులపై బలవంతుల దౌర్జన్యాలను ఎట్టి పరిస్థితులలోనూ సహించబోమన్నారు. జిల్లాలో లక్షా ఎనభై వేల ఎకరాలలో జరిగిన ఫ్రీహోల్డ్ కింద 17 వేల ఎకరాలలో తప్పులు గుర్తించామన్నారు. వీటిని సరిచేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలకు ప్రభుత్వం జవాబుదారీతనంగా ఉంటుందన్నారు. ఈ దిశగా ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా అధికారులు కూడా పనిచేయాలని ఆయన స్పష్టం చేశారు. అదేవిధంగా నందనవనం నుంచి జరుగుమల్లికి దగ్గర దారి కావాలని స్థానికులు కోరగా ఉపాధిహామీ పనులతో తారురోడ్డు వేస్తామని మంత్రి తెలిపారు. పొలాలకు వెళ్లే డొంకరోడ్లను కూడా బాగుచేయిస్తామని చెప్పారు.

కలెక్టర్ మాట్లాడుతూ నందనవనంలో ఇప్పటికే రీసర్వే పూర్తయినందున ప్రస్తుతం జాయింట్ ఎల్.పి.ఎం. ఫిర్యాదులు ఎక్కువగా వచ్చాయన్నారు. గతంలో నిర్వహించిన గ్రామసభలో కూడా దీనిపైనే ఫిర్యాదులు రావడంతో వాటిలో 35 ఫిర్యాదులను పరిష్కరించినట్లు కలెక్టర్ చెప్పారు. రెవెన్యూ సదస్సులు ముగిశాక 45 రోజులలోపు ఈ ఫిర్యాదులన్నింటినీ పరిష్కరిస్తామని ఆమె స్పష్టం చేశారు. ఇళ్లు, రోడ్డు సమస్యలు కూడా కొందరు ప్రస్తావించారని, వాటిని కూడా నిబంధనల మేరకు పరిష్కరిస్తామని ఆమె తెలిపారు. కార్యక్రమంలో ఆర్.డి.ఓ. లక్ష్మీ ప్రసన్న, తహశీల్దార్ బి. జనార్ధన్, సర్పంచ్ కొమ్మాలపాటి సునంద, ఆర్ఐ విజయప్రసూన, సర్వేయర్ బాబూరావు, విఆర్ఒ కె.రామారావు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# 11వ పిఆర్‌సి అరియర్స్ చెల్లించాలి

- పెన్షనర్ల సంఘ రాష్ట్ర అధ్యక్షులు డి.వెంకటేశ్వర్లు డిమాండ్
- ఉత్సాహంగా పెన్షనర్ల సర్వసభ్య సమావేశం

మాట్లాడుతున్న డి.వెంకటేశ్వర్లు

**ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్**

రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లకు 2018 నుంచి ఇవ్వాల్సిన డిఆర్ బకాయిలు, 11వ పిఆర్‌సి అరియర్స్ వెంటనే చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘ అధ్యక్షులు, ఆలిండియా ప్రభుత్వ పెన్షనర్ల ఫెడరేషన్ కార్యదర్శి డి.వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఒంగోలు ఎన్‌జిఒ హోంలో ప్రకాశం జిల్లా ప్రభుత్వ పెన్షనర్ల సంఘం సర్వసభ్య సమావేశం శనివారం జరిగింది. తొలుత విశిష్ట అతిథి జిల్లా ఖజానా శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎ.జగన్నాథరావు జాతీయ జెండాను ఎగురవేశారు. తరువాత రాష్ట్ర సంఘ జెండాను ప్రభుత్వ పెన్షనర్ల సంఘం అధ్యక్షులు డి.వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. డిఎస్ నకరా చిత్రపటానికి అతిథులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. సమావేశానికి సంఘం జిల్లా అధ్యక్షులు బి.అంకిరెడ్డి అధ్యక్షత వహించి మాట్లాడారు. గత ప్రభుత్వం తగ్గించిన అడిషనల్ క్వాంటమ్ తిరిగి పెంచాలన్నారు. తదుపరి డాక్టర్ కంచర్ల సుబ్బారావు కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టారు. కోశాధికారి జి.రామకోటేశ్వరరావు జమా ఖర్చుల నివేదికను సమర్పించి, సభ్యుల ఆమోదం పొందారు. ఈ సందర్భంగా సంఘ రాష్ట్ర అధ్యక్షులు డి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత ప్రభుత్వం తగ్గించిన అడిషనల్ క్వాంటమ్‌ను తిరిగి పూర్వ స్థితికి తీసుకురావాలని కోరారు. 2018 జులై నుండి ఇవ్వవలసిన డి.ఆర్ అరియర్సు, 11వ పే రివిజన్ అరియర్స్‌ను వీలైనంత త్వరగా ఇవ్వాలని కోరారు. 12వ పిఆర్‌సిని నియమించి ఐఆర్ ప్రకటించాలని కోరారు. రాష్ట్ర సెక్రెటరీ జనరల్ ప్రభుదాస్ మాట్లాడుతూ 80, 90 ఏళ్ళ పెన్షనర్లు బతికుండగానే వారి అరియర్స్‌ను ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెన్షనర్లు వయో వద్దులు కావటంతో వారికి హెల్త్ కార్డుల ద్వారా క్యాషెస్ ట్రీట్మెంట్ అన్ని హాస్పిటల్స్ లో జరిగేట్లు ప్రభుత్వం చూడాలన్నారు. రాష్ట్ర సంఘం సెక్రటరీ కొప్పోలు రామారావు మాట్లాడుతూ ప్రభుత్వం తమ డిమాండ్లను త్వరగా తీర్చకపోతే పోరాటానికి సిద్ధపడాలన్నారు. జిల్లా ఖజానాధికారి ఎ.జగన్నాథం మాట్లాడుతూ పెన్షనర్లు వారి సమస్యలపై ఎప్పుడైనా కలవవచ్చని లేదా వారి సంఘ నాయకుల ద్వారా సమస్యలను తెలియజేయాలన్నారు. పెన్షనర్ల కమ్యూటేషన్ డిడక్షన్ విషయంలో ప్రస్తుత ప్రభుత్వం సత్వర నిర్ణయం తీసుకుందన్నారు. ఒంగోలు ఎస్‌టిఒ డి.రాజ్యలక్ష్మి మాట్లాడుతూ పెన్షనర్ల సమస్యలపై ఎప్పుడైనా కలసి నివత్తి చేసుకోవాలన్నారు. ఎన్జీవో సంఘ జిల్లా అధ్యక్షులు కె.శరత్‌బాబు మాట్లాడుతూ పెన్షనర్లు తమ సీనియర్లని వారి సమస్యల కోసం జెఎసి తరపున పోరాటం చేస్తామన్నారు. ప్రభుత్వం త్వరలో పెన్షనర్లు, ఉద్యోగులకు రావలసిన బకాయిలను ఇచ్చి, పెండింగ్ డిఏలను ఇవ్వాలన్నారు అనంతరం 75 సంవత్సరాలు నిండిన పెన్షనర్లకు 30 మందిని ఘనంగా సన్మానించారు. సమావేశంలో అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎమ్.రామకష్ణ , సంఘ నాయకులు, పెన్షనర్లు పాల్గొన్నారు.

## వైపాలెం పోలీసు అధికారులకు రివార్డులు

**ప్రజాశక్తి-యర్రగొండపాలెం**

రివార్డు అందజేస్తున్న ఎస్‌పి దామోదర్

యర్రగొండపాలెం పోలీసు అధికారులతో పాటు సిబ్బందికి జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ శనివారం ఉత్తమ ప్రశంసా పత్రాలతో పాటు రివార్డులు అందజేశారు. యర్రగొండపాలెం మండలంలోని గుర్రపుశాల గ్రామంలో జరిగిన సింగరపు చిన్న కోటమ్మ హత్య చేసును ఛేదించడంలో ప్రతిభ కనపరిచిన పోలీస్ సిబ్బందిని ఆయన రివార్డులతో సత్కరించారు. సిఐ సిహెచ్ ప్రభాకరరావు, ఎస్సై పి చౌడయ్యతో పాటు వారికి సహకరించిన కానిస్టేబుల్ పి భాష వలి, జి అనిల్ కుమార్‌లకు జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ అభినందించారు. మెమెంటోలతో సత్కరించారు. రివార్డులు అందజేశారు.

## సొసైటీ కమిటీల అభిప్రాయ సేకరణ

**ప్రజాశక్తి-యర్రగొండపాలెం**

నియోజకవర్గంలోని యర్రగొండపాలెం, పుల్లలచెరువు, త్రిపురాంతకం, పెద్దదోర్నాల, పెద్దారవీడు మండలాల్లో ఉన్న వ్యవసాయ పరపతి సంఘాల సొసైటీలకు త్రిమెన్ కమిటీలను ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిన నేపథ్యంలో అభ్యర్థుల ఎంపికపై శనివారం యర్రగొండపాలెం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో టిడిపి నియోజకవర్గ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు నాయకులతో సమావేశం నిర్వహించారు. మండలాల వారీగా మండలాల్లో ఉన్న సొసైటీకి సంబంధించిన పరిధిలోని నాయకులతో విడివిడిగా మంతనాలు నిర్వహించారు. నాయకుల అభిప్రాయం సేకరించి రాష్ట్ర పార్టీ కార్యాలయానికి పంపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు మస్తాన్‌వలీ, మంత్రూనాయక్, షేక్ వలి, కంచర్ల సత్యనారాయణ గౌడ్, చీదెళ్ల నాగేశ్వరరావు, సుబ్బయ్య, కామేపల్లి వెంకటేశ్వర్లు, రఫీ, ఆదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవోపై దాడిని ఖండిస్తూ నిరసన

**ప్రజాశక్తి-పుల్లలచెరువు**

నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

అన్నమయ్య జిల్లా, గాలివీడు ఎంపీడీవోపై వైసిపి నేత దౌర్జన్యాన్ని ఖండిస్తూ.. పుల్లలచెరువు మండల అభివద్ధి అధికారి కార్యాలయం వద్ద ఎంపిడిఒ వసంతరావునాయక్ ఆధ్వర్యంలో శనివారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఈవోఆర్డీ యలకా శ్రీను, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ శేషయ్యకు సతీవియోగం

**ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్**

విజయలక్ష్మి (ఫైల్)

జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఎస్‌వి.శేషయ్య సతీమణి విజయలక్ష్మి(56) అనారోగ్యంతో శనివారం రాత్రి ఎనిమిది గంటలకు మృతిచెందారు. ఈ సందర్భంగా పలువురు ఆమె మృతికి సంతాపం తెలిపారు. శేషయ్యను పరామర్శించారు.

# విద్యుత్ ఛార్జీలు పెంచింది వైసీపీ ప్రభుత్వమే..

**గిరిజన కార్పొరేషన్ డైరెక్టర్ అంజయ్య**

మాట్లాడుతున్న అంజయ్య

**ప్రజాశక్తి-యర్రగొండపాలెం**

విద్యుత్ ఛార్జీలు పెంచింది గత ఐదేళ్లలో అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వమేనని టిడిపి రాష్ట్ర ఎస్టీ సెల్ అధికార ప్రతినిధి, ఆంధ్రప్రదేశ్ గిరిజన కార్పొరేషన్ డైరెక్టర్ చెవుల అంజయ్య పేర్కొన్నారు. శనివారం యర్రగొండపాలెం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసీపీ ప్రభుత్వంలో విద్యుత్ ఛార్జీలు పెంచిన మీరే తిరిగి ధర్నాలు చేయడం విడ్డూరంగా ఉందని చెప్పారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడు నెలలు కావస్తోం దన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ లన్నీ ఒక్కొక్కటిగా కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్.. నష్టాల్లో ఉన్న రాష్ట్రాన్ని గాడిలో పెట్టే పనిలో నిమగ్నమయ్యారని చెప్పారు. విద్యుత్ ఛార్జీలు పెంచారని టిడిపి ప్రభుత్వంపై అపనిందలు వేయడం తగదని హితవు పలికారు. కార్యక్రమంలో వెంకటాద్రిపాలెం సర్పంచ్ బోడ శ్రీశైలపతి నాయుడు, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి బోడ చెన్నవీరయ్య, టీడీపీ సీనియర్ నాయకులు చేదూరి, ప్రభాకర్, టీడీపీ పాలుట్ల గ్రామ అధ్యక్షులు నిమ్మల ఈదన్న, నాయకులు కొక్కెర వెంకట నారాయణ పాల్గొన్నారు.

# పంటలు వర్షార్పణం

- కంది, మిర్చి, శనగ, పొగాకు పైర్లపై తీవ్ర ప్రభావం
- విజృంభిస్తున్న తెగుళ్లతో రైతులు ఆందోళన

**ప్రజాశక్తి-తర్లుపాడు**

పంటలను పరిశీలిస్తున్న రైతుసంఘం, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు

అల్పపీడనం ప్రభావంతో నాలుగు రోజుల పాటు కురిసిన ముసురు వర్షాలకు రైతులు సాగు చేసిన కంది, మిర్చి, శనగ, పొగాకు, మినుము, వరి, ఒరిగ పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ముఖ్యంగా మిర్చి, కంది, శనగ, పొగాకు పైర్లపై తీవ్ర ప్రభావం చూపించింది. ఆరుగాలం శ్రమించి పంట చేతికి వచ్చే దశలో ముసురు వర్షాలు కురవడంతో పంటలు వర్షార్పణయ్యాయి. దీంతో రైతులు లబోదిబోమంటూ, ఎటూ దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. పంటలు కొంతమేరైనా కాపాడుకునేందుకు నానా అవస్థలు పడుతున్నారు. దీనికి తోడు తెగుళ్ల విజంభించడంతో మందులు పిచికారీ చేసి నివారించే ప్రయత్నం చేస్తున్నారు. కల్లాలలో ఆరు పోసిన మిరపకాయలు తడిచి, బూజు పట్టిపోయాయి. కొంత పంటనైనా కాపాడుకునేందుకు కాయలను తిరగ తిప్పుకుంటూ వేరు చేస్తున్నారు. కొంచెం తెరపిస్తే చాలు మిర్చిని కాపాడుకునేందుకు అధిక కూలి వెచ్చించి.. గ్రేడింగులు చేస్తున్నారు. మండల వ్యవసాయ అధికారి టి.వెంకటేశ్వర్లు గ్రామాలలో పంటలను పరిశీలించారు. వర్షం పడకు ముందు కోసిన వరి బోదెలు తడిచి గింజలు మొలకెత్తుతున్నాయి. కంది పంట పూత పిందె రాలింది. మినుము పంట పూర్తిగా దెబ్బతింది. అన్ని పంటలకు తెగుళ్ల సోకినట్లు వ్యవసాయ అధికారులు గుర్తించారు. తెగుళ్ల నివారణకు, పంటలకు పిచికారీ చేయవలసిన మందులను గురించి రైతులకు సూచనలు, సలహాలు అందించారు. ఏదేమైనా ప్రస్తుతం కురిసిన వర్షాలకు పంటలు వర్షార్పణం కావడంతో, అప్పులు తెచ్చి మరీ పైర్లు సాగుచేసిన రైతన్నలు నట్టేట మునిగిపోయారు.

### రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి

అకాల వర్షాల కారణంగా దెబ్బతిన్న పంటలకు ప్రభుత్వం నష్టపరిహారం కల్పించి ఆదుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మా బాలనాగయ్య డిమాండ్ చేశారు. మండలంలోని వివిధ గ్రామాలలో దెబ్బతిన్న పంటలను రైతు సంఘం నాయకులు పాపిరెడ్డితో కలిసి శుక్రవారం ఆయన పరిశీలించారు. నష్టపోయిన పంటలను పరిశీలించి, రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలని బాలనాగయ్య డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కోలగట్ల సత్యనారాయణరెడ్డి, ఎన్నిక ఆవుల రాజు, రైతులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి

- రైతులను దగా చేస్తున్న ప్రైవేటు వ్యాపారులు
- ఏర్పాటు కాని ప్రభుత్వ కొనుగోలు కేంద్రం
- ఎకరానికి రూ.11వేలు నష్టపోతున్న అన్నదాతలు
- సిపిఎం జిల్లా నాయకులు తాండవ రంగారావు

**ప్రజాశక్తి-దర్శి**

ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయకపోవడంతో రైతులు ఎకరానికి దాదాపు రూ.11వేలు నష్టపోతున్నారని, వెంటనే కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు తాండవ రంగారావు డిమాండ్ చేశారు. స్థానిక సుందరయ్య భవనంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ధాన్యం గ్రేడ్-1 రకం 75కేజీలు బస్తా రూ.1740, సాధారణ రకం రూ.1725 మద్దతు ధరగా ప్రకటించిందని తెలిపారు. ఒక పక్క ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించక పోవడం, మరో పక్క వరుస తుఫానుల కారణంగా రైతులు కల్లాలలోనే 75 కేజీల బస్తా రూ.1400లకే అమ్ముకుంటూ బస్తాకి రూ.340 నష్టపోతున్నారని అవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రైతులు నష్టపోకుండా అన్ని చోట్ల ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు మద్దతు ధరతోపాటు 12 గంటలలోనే డబ్బులు ఇస్తామని ప్రకటించారని గుర్తు చేశారు. ఇది ఎక్కడా అమలు కావడం లేదన్నారు. దర్శి ప్రాంత రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. వెంటనే కొనుగోలు కేంద్రాన్ని దర్శిలో ప్రారంభించాలని, లేక పోతే రైతులతో ఆందోళన, పోరాటాలు చేస్తామన్నారు.

తాండవ రంగారావు

# పెండింగులో ఉన్న బకాయిలు చెల్లించాలి

**ప్రజాశక్తి - సిఎస్‌పురం**

ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు ఈ నెల 31లోపు తమ వివరాలు టిఐఎస్‌లో నమోదు చేసి ఆన్‌లైన్ చేసుకోవాలని ఎపిటిఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ నాయబ్ రసూల్ తెలిపారు. టిఐఎస్ నమోదు ఫారాలు అందచేసి, ఎపిటిఎఫ్ అప్డేట్ కొరకు సులభ ప్రక్రియను ఎపిటిఎఫ్ సబ్‌కమిటీ సభ్యుడు చంద్రశేఖర్ వివరించారు. త్వరలో పూర్తి చేయవలసిన ట్యాక్స్ మోడల్ ఫారాలు పంపిణీ చేశారు. ఉపాధ్యాయులు తమ ట్యాక్స్ వివరాలు సరిగ్గా పూర్తి చేసుకోవాలని చెప్పారు. సరైన వివరాలతో ట్యాక్స్ ఫారాలు నింపు కోవాలని తెలిపారు. మండల అద్యక్షులు తోట శ్రీనివాసులు మాట్లాడుతూ ఎపిటిఎఫ్ ఉపాధ్యాయుల సర్వీస్ విషయాలు ఎప్పటికప్పుడు పూర్తి చేస్తూందని తెలిపారు. దీనికి అనుగుణంగా కనిగిరిలోని జోనల్ కార్యాలయ నిర్వహణకు సహకరించాలన్నారు. మండల ప్రధాన కార్యదర్శి జెఎస్ ఆనంద్‌బాబు మాట్లాడుతూ జనవరి 11న ఒంగోలులో జరగనున్న కామ్రేడ్ పరమేశ్వరరావు సంస్మరణ సభకు హాజరు కావాలని కోరారు. ఎపిటిఎఫ్ అధికార పత్రిక ఉపాధ్యాయ చందా దారులుగా చేరాలని కోరారు. ఈ సందర్భంగా బిసివైపి రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయినిగా ఎంపికైన ఏ సంజీవరాణిని ఘనంగా సన్మానించారు. ప్రభుత్వం ఏర్పడి 6 నెలలు పూర్తి అయ్యిందని, పెండింగ్‌లో ఉన్న ఎపిజిఎల్ఐ లోన్లు, క్లోజర్‌లు, పిఎఫ్ లోన్లు ఏవి ఇంత వరకూ జమ కాలేదని అన్నారు. పెండింగ్‌లో ఉన్న డిఏ బకాయిలు చెల్లించాలని కోరారు. తక్షణమే 30శాతం మధ్యంతర భృతి ఇవ్వాలని, సరెండర్ లీవులు చెల్లించాలని డిమాండు చేశారు. సమావేశంలో ఎపిటిఎఫ్ నాయకులు డి సుబ్బరాయుడు, జి మల్లికార్జునరాజు, కమ్మనేతి వెంకటేశ్వర్లు, అహమ్మద్, సునీతాదేవి, ఏ సంజీవరాణి, బత్తుల రవీంద్ర, సిహెచ్ చంద్ర శేఖర్, ఇండ్ల ప్రసాద్, వహీద్, చిన్ననారాయణ, కె రామసుబ్బారావు, వై శ్రీహరి, పెంచల నరసయ్య, ముప్పాళ్ళ ప్రసాద్, గాలి రవీంద్రబాబు, డి పున్నమ్మ, మధుబాబు, ఎలికా శ్రీనివాసులు, సరోజీనమ్మ, ఎలిజబెత్, సౌజన్య, కట్టా లక్ష్మి, సాయి, సురేష్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా కార్యదర్శి షేక్ నాయబ్ రసూల్

# రైతుల సమస్యల పరిష్కారానికి కృషి

స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ విజయజ్యోతి

**ప్రజాశక్తి - సిఎస్ పురం**

రైతు సమస్యలను గుర్తించి రెవిన్యూ సదస్సుల ద్వారా పరిష్కారానికి కృషి చేస్తామని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ విజయజ్యోతి అన్నారు. భూ అక్రమాలు జరిగాయనే నెపంతో రైతులకు సంబం ధించిన అన్ని సర్వే నెంబర్లను వివాదంలో పెట్టడం వల్ల చాలా ఇబ్బందులు పడుతున్నట్లు రైతులు వివరించారు. అక్రమాలు చోటు చేసుకున్న సర్వే నెంబర్లను డిస్ప్యూట్లో ఉంచి మిగతా నెంబర్లను వివాదం నుంచి తొలగించాలని రైతులు కోరారు. తహశీల్దార్ మంజునాథరెడ్డి, సర్పంచ్ బత్తుల కృష్ణకుమారి, రమణయ్య, తిరుపతయ్య పాల్గొన్నారు.

**కొనకనమిట్ల :** ప్రభుత్వం చేపడుతున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటి తహశీల్దార్ అరుణ అన్నారు. నాగరాజుకుంటలో రెవిన్యూ సదస్సు నిర్వహించారు. ఎస్సీ కాలనీలో పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. సర్పంచ్ కామసాని వెంకట సుబ్బారెడ్డి, ఆర్ఐ మహాదేవరెడ్డి, విఆర్ఓలు కె జానయ్య, సుబ్బారెడ్డి, ఎం రమేష్, బాషా, సర్వేయర్లు రాజశేఖర్, కంప్యూటర్ ఆపరేటర్లు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

**దర్శి :** మండలంలోని కొత్తపల్లిలో జరిగిన రెవెన్యూ సదస్సులో 8 అర్జీలు వచ్చినట్లు డిప్యూటి తహశీల్దార్ వెంకటేశ్వర్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచి బి రామారావు, ఆర్ఐ పి శ్రీనివాసరావు, మాజీసర్పంచి గొర్రె సుబ్బారెడ్డి, గోవింద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**పామూరు :** రైతుల సమస్యల పరిష్కృష్కారానికే సదస్సులు ప్రభుత్వం నిర్వహిస్తున్నట్లు యారవ శ్రీనివాసులు అన్నారు. వర్గంపల్లిలో సర్పంచ్ దేవనబోయిన సుబ్బయ్య అధ్యక్షతన రెవెన్యూ సదస్సు నిర్వహించారు. అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని కోరారు. చుక్కల భూముల సమస్య ఉందని, వాటిని వెంటనే పరిష్కరించాలని అన్నారు. అన్నదమ్ముల భూ సమస్యల ఉంటే అర్జీ రూపంగా ఇవ్వాలని తహశీల్దారు బివి రమణరావు అన్నారు. సబ్సిడీ విత్తనాలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ సింగిల్ విడ్ చైర్మన్ బి జయరామిరెడ్డి, పంచాయతీ సెక్రటరీ హరి నారాయణ, కె రమణయ్య, రైతులు పాల్గొన్నారు.

రైతుల నుండి దరఖాస్తుల స్వీకరిస్తున్న అధికారులు

సదస్సులో మాట్లాడుతున్న డిప్యూటి తహశీల్దార్ అరుణ

సదస్సులో దర్శి డిప్యూటి తహశీల్దార్ వెంకటేశ్వర్లు

మాట్లాడుతున్న తాళ్లూరు జడ్‌పిటిసి మారంవెంకటరెడ్డి

# అధికారులు సమన్వయంతో పనిచేయాలి

**ప్రజాశక్తి-తాళ్ళూరు**

ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేయాలని జడ్‌పిటిసి మారం వెంకటరెడ్డి అన్నారు. స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో ఎంపిపి తాటికొండ శ్రీనివాసరావు అధ్యక్షతన శనివారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి శ్రీనివాసరావు మాట్లాడుతూ మూడు నెలలకు ఒకసారి జరిగే సమావేశంలో అధికారులు లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధానంగా తహశీల్దార్ రాలేదని పేర్కొన్నారు. విఠలాపురం సర్పంచి మారం ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ విద్యుత్ ఎఇ పర్మనెంట్‌గా వేయాలని, ప్రభుత్వ ఆసుపత్రిని 30పడకల ఆసుపత్రిగా మార్చాలని కోరారు. పలువురు అధికారులు వారి శాఖ పరిధిలో మాట్లాడారు. పలువురు సర్పంచులు తమ సమస్యలు వివరించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ యడమకంటి వెంకటేశ్వరరెడ్డి, ఎంపిడిఓ కె సుందరరామయ్య, డిటి ఇమ్మానియేల్‌రాజు పాల్గొన్నారు.

పశుగణన సర్వేను పర్యవేక్షిస్తున్న వైద్యాధికారి రాజ్యలక్ష్మి

# పశుగణన సర్వే పరిశీలన

**ప్రజాశక్తి-కొనకనమిట్ల**

మండలంలో పశు గణన సర్వే ఇప్పటికీ 81శాతం పైగా పూర్తి చేసినట్లు పశువైద్యాధికారి వి రాజ్యలక్ష్మి తెలిపారు. పశుగణన సర్వేకు పోషకులు సహకరించి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మండలంలోని గొట్లగట్టు గ్రామంలో శనివారం జరుగుతున్న సర్వేను ఆమె పరిశీలించారు. ఇంటింటికి తిరిగి నిషితంగా పరిశీలించి పోషకులకు అవగాహన కల్పించాలని అన్నారు. ఎన్యూమరేటర్లకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. సర్వే వల్ల భవిష్యత్తులో అనేక ప్రయోజనాలు పొందే అవకాశం ఉందన్నారు. ఈ సర్వే వచ్చే ఏడాది ఫిబ్రవరి 28వరకు జరుగుతుందని తెలిపారు. ఇప్పటికీ సర్వే చేయించుకోని పోషకులు చేసుకోవాలని అన్నారు. ఏన్యూమరేటర్ల డేటా గురించి సిబ్బంది వరలక్ష్మి, శివాజీనాయక్‌కు వివరించారు. పశు గణనలో నమోదు చేసుకోవడం ద్వారా భవిష్యత్తులో ప్రభుత్వం నుండి అమలయ్యే అనేక పథకాలకు అనుసంధానం అవుతాయని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పరిటాల సుబ్బయ్య, లక్ష్మీ ఏడుకొండలు, పవన్, పశుపోషకులు పాల్గొన్నారు.

## కదిరి అల్లుడు విష్ణుస్వరూప్ మృతి

**ప్రజాశక్తి-సిఎస్ పురం**

విష్ణుస్వరూప్ (45)

కనిగిరి మాజీ శాసన సభ్యులు కదిరి బాబురావు అల్లుడు విష్ణుస్వరూప్ (45) శనివారం గుండెపోటుతో హైదరాబాదులో మృతి చెందారు. విష్ణు స్వరూప్ మాజీ మంత్రి సి రామచంద్రయ్య కుమారుడు. మృతుడికి ఒక కుమార్తె, కుమారుడు ఉన్నారు. అల్లుడు ఆకస్మిక మరణ వార్త వినగానే కదిరి బాబురావు కుటుంబం శోకసముద్రంలో మునిగిపోయింది. విష్ణు స్వరూప్ మృతి పట్ల మండలానికి చెందిన పలువురు రాజకీయ నాయకులు సంతాపం తెలిపారు.

ల్యాప్‌టాప్ అందజేస్తున్న దాత

## ల్యాప్‌టాప్ బహూకరణ

**ప్రజాశక్తి-సిఎస్.పురం**

ఎపిటిఎఫ్ ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు విశేష సేవలందిస్తున్నదని, ఇంకా మెరుగైన సేవలందించేందుకు వీలుగా అధునాతన ల్యాప్ ట్యాప్‌ను రిటైర్ ఎంఇఓ కె శ్రీనివాసులు, వడ్డెపాలెం టీచర్ కె సౌబాగ్యలక్ష్మి బహుకరించారు. వీరికి మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తోట శ్రీనివాసులు, జెఎస్ ఆనంద్‌బాబు, జిల్లా కార్యదర్శి షేక్ నాయబ్‌రసూల్ ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక మెయిన్‌స్కూల్‌లో జరిగిన ఎపిటిఎఫ్ సమావేశంలో రూ.70వేల విలువైన ల్యాప్‌ట్యాప్‌ను దాతలు అందజేశారు. ఎపిటిఎఫ్ నాయకులు దాతలను ఘనంగా సన్మానించారు.

ఆల్‌ఇన్‌వన్ పుస్తకాలు పంపిణీ చేసిన ట్రస్టు ప్రతినిధులు

## విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

**ప్రజాశక్తి-తాళ్ళూరు**

మండలంలోని నాగంబొట్లపాలెం ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు బూచేపల్లి వెంకాయమ్మ, సుబ్బారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆల్ ఇన్ వన్ పుస్తకాలను శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అంజలి మాట్లాడుతూ 10వ తరగతి విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ పుస్తకాలు ఎంతో ఉపయోగకరమన్నారు. ఆల్ ఇన్ వన్ పుస్తకాలు చదివిన విద్యార్థులకు ఎక్కువ మార్కులు గతంలో వచ్చాయని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న మంత్రి అచెన్నాయుడు

## క్యాలెండర్ ఆవిష్కరణ

**ప్రజాశక్తి-దర్శి**

విజయవాడలో రాష్ట వ్యవసాయ శాఖ మంత్రి కింజరపు అచ్చెన్నాయుడుచే టీడీపీ ప్రకాశం మాజీ లీగల్ సెల్ అధ్యక్షుడు పరిటాల సురేష్ నూతన సంవత్సర క్యాలండర్ ను శనివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో సతీష్, శివరామకృష్ణ, యోగేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# రీసర్వేకు రైతులు సహకరించాలి

## అవగాహన ర్యాలీలో ఆర్‌డీవో చంద్రశేఖర్

**ప్రజాశక్తి-బల్లికురవ**

భూముల రీసర్వేకు రైతులు సహకరించి పారదర్శకంగా నిర్వహించేందుకు తమ వంతు శ్రద్ధ చూపాలని ఆర్‌డీవో చంద్రశేఖర్ నాయుడు అన్నారు. మండలంలోని గుంటుపల్లి గ్రామంలో శనివారం జరిగిన భూముల రీసర్వే ర్యాలీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. స్థానిక సచివాలయం వద్ద నుండి ర్యాలీ ప్రారంభమై గ్రామంలోని ప్రధాన వీధుల గుండా కొనసాగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు తమ వద్ద ఉన్న పత్రాలను తీసుకుని సర్వే జరిగే సమయంలో సంబంధిత అధికారులకు అందించి సహకరించాలని ఆయన కోరారు. గతంలో జరిగిన పొరపాట్లకు తావు లేకుండా సర్వే కొనసాగుతుందన్నారు. భూములకు హద్దులు నిర్ధారించే సమయంలో సంబంధిత రైతులు అధికారులకు తమ వంతు సమాచారం అందించాలన్నారు. క్లస్టర్ ఇన్‌ఛార్జి, తెలుగుదేశం సీనియర్ నాయకుడు గోవిందరావు తహశీల్దార్ రవి నాయక్, సర్పంచ్ కృష్ణకుమారి శ్రీమన్నారాయణ, తాసిల్దార్ ప్రహర్ష, సర్వేయర్ శంకర్, వీఆర్వోలు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

**పంగులూరు:** పంగులూరు మండలంలోని బైటమంజులూరు గ్రామంలో భూముల రీసర్వేను శనివారం రెవెన్యూ అధికారులు ప్రారంభించారు. గ్రామంలో అధికారులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ పి.సింగారావు మాట్లాడుతూ బైటమంజులూరు గ్రామ విస్తీర్ణం 1,635 ఎకరాల 54 సెంట్లు అన్నారు. దీనికిగాను గ్రామంలో రీసర్వే చేసేందుకు మొత్తం ఆరు బ్లాకులుగా ఏర్పాటు చేశామని తెలిపారు. సిబ్బందితో ఐదు టీములు ఏర్పాటు చేసి రీసర్వే నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ తెలిపారు. జనవరి 16న రెండోసారి రీ సర్వే చేస్తామని, 30వ తేదీన గ్రామసభ ఏర్పాటు చేస్తామని, రెండవ గ్రామసభ జనవరి 17వ తేదీన జరుపుతామని తెఇపారు. గ్రామ సరిహద్దు, బ్లాక్ సరిహద్దు కొలతలకు జనవరి 6వ తేదీ నుంచి ఏడో తేదీ వరకు నోటీసులు జారీ చేస్తామని చెప్పారు. ఫీల్డ్ ఎంక్వయిరీని ఈనెల 31వ తేదీ నుంచి జనవరి 11వ తేదీ వరకు జరుపుతామని, గ్రామ సరిహద్దు, బ్లాక్ సరిహద్దు రీ ఫిక్సింగ్ జనవరి 16వ తేదీ నుంచి జనవరి 31వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. పట్టా భూముల కొలతలను ఫిబ్రవరి ఒకటో తేదీ నుంచి ఫిబ్రవరి 28వ తేదీ వరకు జరుపుతామని తహశీల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులతో పాటు గ్రామ సర్పంచి రుక్మిణమ్మ, మాజీ సర్పంచ్ శివరాజు, తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షుడు శ్రీనివాసరాజు, తిరుమల రాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు

**కొల్లూరు:** కొల్లూరు మండల పరిధిలోని చిన్న పులివర్రు గ్రామంలో రీ సర్వేపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రీసర్వే ప్రాముఖ్యతను తెలియజేస్తూ అధికారులు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బి.వెంకటేశ్వర్లు, రెవెన్యూ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

**యద్దనపూడి:** మండలంలోని పూనూరులో శనివారం రీసర్వేపై రైతులకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ రవి కుమార్ మాట్లాడుతూ రైతులు తమ భూములకు సంబంధించిన సమస్యలపె అర్జీలు ఇచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ విష్ణు, సీనియర్ అసిస్టెంట్ భాస్కరరావు, వీఆర్వోలు వసంతరావు, సత్యనారాయణ, వీఆర్‌ఏ అశోక్, నాయకులు సాంబయ్య, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**పర్చూరు:** మండలంలోని రమణనాయపాలెం గ్రామంలో రీసర్వేపై అవగాహన ర్యాలీ శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ బ్రహ్మయ్య మాట్లాడుతూ సర్వేలో సంబంధిత రైతులు పాల్గొని సహకరించాలని సూచించారు. ఈ రీసర్వే ర్యాలీలో గ్రామస్తులు, రైతులు, పాల్గొన్నారు. సర్వే సమయంలో రైతులు హాజరై తమ భూమి సరిహద్దులు కూడా చూపించి సర్వేకి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బ్రహ్మయ్య, డిప్యూటీ తహశీల్దార్ అరుణ, బాలాంజనేయులు, ఆర్‌ఐ ప్రేమ్ కుమార్, వీఆర్వోలు శ్రీనివాసరావు, హుస్సేన్, వై.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

**వేటపాలెం:** భూమి యజమానులందరూ సంబంధిత డాక్యుమెంట్లను, పూర్తి ఆధారాలను దగ్గర ఉంచుకోవాలని మండల తహశీల్దార్ పి.పార్వతి తెలిపారు. శనివారం మండల పరిధిలోని పుల్లరిపాలెం పంచాయతీలో రీసర్వే ప్రారంభోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ రీసర్వే జరిగేటప్పుడు అధికారులు అడిగే పూర్తి ఆధారాలను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. అధికారుల సర్వే జరుగుతున్న సమయంలో సంబంధిత ప్రజలు అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ కొల్లా సుబ్బారావు, తహశీల్దార్ తాతా శ్రీనివాసరావు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

**రేపల్లె:** రేపల్లె రూరల్ మండలం ఉప్పూడి గ్రామంలో రీసర్వే ప్రాజెక్ట్ ప్రారంభోత్సవ ర్యాలీని తహశీల్దార్ ఎం.శ్రీనివాస రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమం ఈ ర్యాలీ ద్వారా చేపట్టి ప్రజలను చైతన్య వంతులను చేసినట్లు తహశీల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, వీఆర్‌ఏలు, వీఆర్వోలు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

**భట్టిప్రోలు:** మండలంలోని సూరేపల్లిలో శనివారం నుంచి జరగనున్న రీసర్వేపై అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీలో సర్వేయర్లు బి.శ్రీనివాసరావు, ఆనంద బాబు, వీఆర్వో రవి, వాకా శేషుబాబు తదితరులున్నారు.

**వేమూరు:** వేమూరు మండలం వరహాపురం రీసర్వేపై శనివారం తహశీల్దార్ సుశీల ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ రీసర్వే ద్వారా భూ సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. రైతులు అధికారులకు అందుబాటులో ఉండి సహకరించాలని ఆమె కోరారు.

పాడె మోస్తున్న ఎమ్మెల్యే నరేంద్ర వర్మ

## కృషిబాబు మృతి తీరని లోటు

**ఎమ్మెల్యే నరేంద్ర వర్మ**

**ప్రజాశక్తి-బాపట్ల**

టీడీపీ సీనియర్ నాయకులు, హైకోర్టు న్యాయవాది కామేపల్లి కృషిబాబు మృతి పార్టీకి తీరని లోటని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. శనివారం కృషి బాబు మృత దేహంపై పార్టీ జెండా కప్పి అంత్యక్రియలలో పాల్గొని పాడె మోశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కృషిబాబు టీడీపీ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. పార్టీ విజయంలో ప్రధాన పాత్ర పోషించారన్నారు. నరసాయపాలెం గ్రామ అభివృద్ధికి ఎంతో పాటు పడిన కృషి బాబు మన మధ్య లేకపోవడం చాలా బాధాకరం అన్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అని విధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు, యార్లగడ్డ లక్ష్మీనారాయణ, చార్వాక, మాజీ ఎంపీపీ మానం విజేత, తెలుగుదేశం, జనసేన, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేత

**ప్రజాశక్తి-బాపట్ల**

బాపట్ల పట్టణం మున్నంవారిపాలెంలో అనారోగ్యంతో మృతి చెందిన ఎస్.సుబ్బారెడ్డి అంత్యక్రియలకు ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ నిర్వాహకులు శనివారం ఆర్థిక సాయం అందజేశారు. ఆర్గనైజేషన్ అధ్యక్షుడు బండ్రెడ్డి గోపి మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా తమ ఆర్గనైజేషన్ సభ్యుల ఆర్థిక సహకారంతో నిరుపేదలకు సాయం అందిస్తున్నామ న్నారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజేషన్ గౌరవాధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు, కార్యదర్శి బత్తుల సురేష్, కోశాధికారి జోగి సువర్ణ రాజు, లక్ష్మణ్, సురేష్, వి.శ్రీనివాసరావు, నైముల్లా పాల్గొన్నారు.

## ముగిసిన వర్క్ షాప్

**ప్రజాశక్తి-వేటపాలెం**

బిగ్‌డేటా ఎనలిటిక్స్‌పై రెండు రోజుల వర్క్ షాపును విజయవంతంగా నిర్వహించినట్లు కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణా రావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వర్క్‌షాపులో బి.దీవెన రాజు, సీనియర్ అసిస్టెంట్ ప్రొఫెసర్, ఎ.ఐ అండ్ డి.యస్, పాల్గొన్నట్లు తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ బిగ్‌డేటా ఎనలిటిక్స్‌ను ఎలా ఉపయోగిస్తారో విద్యార్థులకు అవగాహన కల్పించారని తెలిపారు.

## ఆర్థిక సాయం అందజేత

**ప్రజాశక్తి-కొండపి:** కొండపి పంచాయతీ పారిశుధ్య కార్మికుడిగా పనిచేస్తున్న గడ్డం అంకయ్య అనారోగ్య కారణంగా మృతి చెందగా, ఫ్రెండ్స్ ఫౌండేషన్ ఫౌండర్ దేపూరి మస్తాన్ ఆయన కుటుంబ సభ్యులకు రూ.10 వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి సురేష్ ఆశీర్వాదం

**ప్రజాశక్తి-కొండపి:** కొండపి వైస్ ఎంపిపి రావులపల్లి కోటరాజు కుమారుడి వివాహానికి మాజీ మంత్రి సురేష్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈయన వెంట మాజీ పీడీడీసీ బ్యాంక్ చైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్య, జూపూడి ప్రభాకర్ రావు, వైసీపీ నాయకులు ఉన్నారు.

## 'శతజయంతి'ని జయప్రదం చేయండి

**ప్రజాశక్తి-వేటపాలెం:** చీరాల గడియార స్తంభం సెంటర్లో ఈనెల 30న జరగనున్న సిపిఐ శత జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని జిల్లా కార్యవర్గ సభ్యులు బత్తుల సామెల్ అన్నారు. శనివారం స్థానిక గడియార స్తంభం సెంటర్లో శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించారు.

అంత్యక్రియలు నిర్వహిస్తున్న పోలీసులు

## పోలీసు లాంఛనాలతో ఏఎస్ఐ అంత్యక్రియలు

**ప్రజాశక్తి - చీరాల**

బాపట్ల పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఎఎస్‌ఐగా విధులు నిర్వహిస్తూ ప్రమాదంలో మృతి చెందిన దాసరి కొండయ్య అంత్యక్రియలు పోలీసు లాంఛనాలతో నిర్వహించారు. శనివారం చీరాల పట్టణం ఆనందపేటలోని వారి స్వగృహంలో చీరాల 2వ పట్టణ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ నాగభూషణం, బాపట్ల పట్టణ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ అహ్మద్ జానీ, వెల్ఫేర్ ఆర్.ఐ శ్రీనివాసరెడ్డి ఇతర పోలీసు అధికారులు, సహ ఉద్యోగులు పూలమాలలు వేసి సంతాపం తెలియజేశారు. దాసరి కొండయ్య 1982లో కానిస్టేబుల్‌గా పోలీస్ శాఖలోకి ప్రవేశించి ఉమ్మడి గుంటూరు జిల్లాలో అనేక పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహించి ఏఎస్ఐగా పదోన్నతి పొందారు. ప్రస్తుతం బాపట్ల పట్టణ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తూ మృతి చెందారు. ఏఎస్సై దాసరి కొండయ్య మృతిపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ సంతాపం తెలియజేశారు. ఆయన కుటుంబానికి పోలీస్ శాఖ అండగా ఉంటుందని, శాఖాపరంగా అన్ని రకాల పరిహారాలు మరియు రాయితీలు సకాలంలో అందించడానికి కృషి చేస్తామని ఎస్పీ తెలిపారు. ఎస్పీ ఆదేశాల మేరకు ఏఎస్ఐ పార్థివ దేహానికి పోలీస్ అధికారులు పూలమాల వేసి ఘన నివాళి అర్పించింది, దాసరి కొండయ్య కుటుంబ సభ్యులకు మట్టి ఖర్చుల నిమిత్తం వారి కుటుంబ సభ్యులకు రూ.25 వేల నగదును వెల్ఫేర్ ఆర్.ఐ శ్రీనివాసరెడ్డి అందజేశారు. అనంతరం శృంగార పేట సమీపంలోని స్మశాన వాటికలో పోలీస్ శాఖ అధికార లాంఛనాలతో ఏఎస్ఐ దాసరి కొండయ్య పార్థివ దేహానికి అంత్యక్రియలు నిర్వహించారు.

## చెత్తను పుష్‌కార్టులలో వేయాలి: కమిషనర్

**ప్రజాశక్తి - రేపల్లె**

పురపాలక సంఘ ప్రజలు తమ ఇళ్లల్లో వచ్చే చెత్తను పుష్ కార్టు లలోనే వేయాలని మున్సిపల్ కమిషనర్ కాకర్ల సాంబశివరావు తెలిపారు. పట్టణ ప్రజల సౌకర్యార్థం స్థానిక ఓపెన్ థియేటర్ స్కూల్లో చెత్తను సేకరించేందకు పుష్ కార్టులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు రోడ్లపైన డ్రైనేజీలలో చెత్తను వేయకుండా పుష్ కార్టులలో వేయాలన్నారు. పారిశుధ్య కార్మికులు ఇంటింటికీ వచ్చి చెత్తను సేకరిస్తారని చెప్పారు. చెత్త సేకరణకు వచ్చినప్పుడు మాత్రమే ఇళ్లల్లో ఉన్న వ్యర్థాలను వారికి వేయాలని రోడ్లపై వేయకూడదని సూచించారు. రేపల్లెలో పారిశుధ్య రహిత పట్టణంగా తీర్చిదిద్దేందుకు రెవెన్యూ శాఖ మంత్రి అనగానే సత్యప్రసాద్ సూచనల మేరకు మొత్తం 60 పుష్‌కార్టులను ఏర్పాటు చేశామన్నారు. ఒక్కో వార్డుకు రెండు కార్టులను కేటాయించి చెత్తను సేకరించే ఏర్పాటు చేశామన్నారు. పారిశుధ్య కార్మికులకు ప్రజలు సహకరించి పట్టణంలో పారిశుధ్యం మెరుగుపరిచే చర్యల్లో భాగస్వాములు కావాలని సూచించారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు, మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ రామచంద్రరావు, ఆర్‌ఐ ప్రసాద్, పురపాలక సంఘ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామసభలతో సమస్యలు పరిష్కారం

**ప్రజాశక్తి-చుండూరు**

చుండూరు మండలంలోని అంబేద్కర్ నగర్‌లో శనివారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో రైతులు పలు రకాల సమస్యలపై అర్జీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నాగరాజారావు మాట్లాడుతూ రైతులందరూ తప్పనిసరిగా రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సదస్సులో రైతులు దాఖలు చేసుకున్న అర్జీలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి వారికి రసీదులను ఇచ్చారు. గ్రామస్తులతో మాట్లాడుతూ గ్రామంలో ఇంకేమైనా సమస్యలు ఉన్న యెడల అర్జీల రూపంలో తెలియపరచాలని తహశీల్దార్ కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నాగరాజారావు, డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాసరావు, అంబేద్కర్ నగర్ సర్పంచ్ మేడికొండు విజయభాస్కర్, అంబేద్కర్ నగర్ గ్రామస్థులు పాల్గొన్నారు.

**బల్లికురవ:** మండలంలోని వేమవరంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేకాధికారి శ్రీనివాసులు మాట్లాడుతూ భూ ఆక్రమణలపై అర్జీలు ఇస్తే పరిష్కరిస్తామన్నారు. ప్రాధాన్యతక్రమంలో అర్జీలు పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో ఆర్‌ఐ పోతురాజు, గ్రామ సర్పంచ్ సుబ్బయ్య చౌదరి, వీఆర్వోలు పాల్గొన్నారు.

**వేమూరు:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెవెన్యూ సదస్సుల ద్వారా రైతులకు సంబంధించిన అనేక భూ సమస్యలు పరిష్కారం అవుతాయని మండల తాసిల్దార్ సుశీల తెలిపారు. మండలంలోని చావలి గ్రామంలో శనివారం రెవెన్యూ సదస్సు జరిగింది. ఈ సందర్భంగా రైతుల నుండి పలు అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, వీఆర్వోలు, రైతులు ఉన్నారు.

**భట్టిప్రోలు:** భట్టిప్రోలులో శనివారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో రైతుల నుంచి 27 దరఖాస్తులు అందినట్లు తహశీల్దార్ మేక శ్రీనివాసరావు తెలిపారు. వచ్చిన సమస్యలను తరితగతిన పరిష్కరించేందుకు వీఆర్వోలు చర్యలు చేపట్టాలన్నారు.

**ముండ్లమూరు:** మండల కేంద్రంలోని రామాలయం వద్ద శనివారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ రెవెన్యూ సదస్సులో కొత్తగా రేషన్ కార్డులు మంజూరు చేయాలని, పెన్షన్లు మంజూరు చేయాలని, భూములు ఆన్‌లైన్ చేయాలని పలువురు అర్జీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి చంద్రశేఖర్ రెడ్డి, ఆర్‌ఐ హనుమంతరావు, సర్వేయర్ కోటమరాజు, సిబ్బంది పి.శేషగిరి, వీఆర్వోలు దయానందం, బ్రహ్మతేజ పాల్గొన్నారు.

# సిఐ మానసికంగా ఇబ్బందులు పెడుతున్నారు..

## ఎక్సైజ్ కార్యాలయం ఎదుట కానిస్టేబుల్ నిరసన

**ప్రజాశక్తి-మార్కాపురం రూరల్**

తనకు సంబంధం లేని విధులను అప్పగిస్తూ తీవ్రంగా ఇబ్బందులకు గురిచేస్తున్న యర్రగొండపాలెం ఎక్సైజ్ సిఐ శ్రీనివాసులుపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతూ యర్రగొండపాలెం ప్రొవిజినరీ అండ్ ఎక్సైజ్ కానిస్టేబుల్ బొక్కె శంకర్‌నాయక్ స్థానిక తర్లుపాడు రోడ్డులోని ప్రొహిబిషన్, అండ్ ఎక్సైజ్ కార్యాలయం ఎదుట బైఠాయించి శనివారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా కానిస్టేబుల్ శంకర్ నాయక్ మాట్లాడుతూ ఎర్రగొండపాలెం ఎక్సైజ్ సిఐ శ్రీనివాసులు తన పట్ల అమర్యాదతో ప్రవర్తిస్తున్నారన్నారు. ఆయనే ముద్దాయిలని పట్టుకొని రావాలని చెబుతారని, మళ్లీ ఆయనే ఫోన్ చేసి మరీ ముద్దాయిని వదిలిపెట్టేసి రమ్మని చెబుతారని, తీరా స్టేషన్‌కు వచ్చిన తర్వాత ముద్దాయి

నిరసన తెలుపుతున్న కానిస్టేబుల్

ఏడీ.? అంటూ మానసికంగా తనను ఇబ్బందులకు గురి చేస్తున్నాడని వాపోయారు. అంతటితో ఆగకుండా.. 'నువ్వు తక్కువ కులం వాడివి రా' అంటూ అనరాని మాటలు అంటున్నారని, దీనిపై ఫిర్యాదు చేసేందుకు యర్రగొండపాలెం పట్టణ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లగా అక్కడ పోలీసులు తన ఫిర్యాదు తీసుకోలేదని, కానీ ఎక్సైజ్ సిఐ శ్రీనివాసులు ఇచ్చిన ఫిర్యాదు తీసుకొని ఎటువంటి విచారణ చేయకుండా తనపై తప్పుడు కేసు నమోదు చేసి 41 నోటీస్ ఇచ్చి పంపించేశారన్నారు. దీంతో తాను ఏఈఎస్ కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన తెలుపుతున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని తన సమస్యపై విచారణ చేపట్టి తనకు న్యాయం చేయాలన్నారు. లేనియెడల తనను ఇబ్బంది పెట్టిన ఉన్నతాధికారుల పేర్లు రాసి మరీ ఆత్మహత్యాయత్నానికి పాల్పడేందుకు సైతం వెనుకాడేది లేదని కానిస్టేబుల్ శంకర్ నాయక్ హెచ్చరించారు.

# 31న సామాజిక పింఛన్ల పంపిణీ

**ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్**

కమిషనర్ వెంకటేశ్వరరావు

ప్రభుత్వ ఆదేశాల ప్రకారం నగరపాలక సంస్థ పరిధిలోని పింఛన్ లబ్ధిదారులకు ఈ నెల 31నే ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లను పంపిణీ చేయనున్నట్లు కమిషనర్ కె.వెంకటేశ్వరరావు శనివారం తెలిపారు. డిసెంబర్ నెలకు సంబంధించిన పింఛన్లను 2025 జనవరి ఒకటి, రెండు తేదీల్లో పంపిణీ చేయాల్సి ఉండగా జనవరి ఒకటి నూతన సంవత్సరం సందర్భంగా పింఛన్లను ఒకరోజు ముందుగానే పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. డిసెంబర్ 31తో పాటు 2025 జనవరి రెండో తేదీ కూడా పింఛన్లు అందజేస్తామని చెప్పారు. సచివాలయ సిబ్బంది, నగరపాలక సంస్థ సిబ్బంది పింఛన్ లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వచ్చి పింఛన్లు అందజేస్తారని తెలిపారు. లబ్ధిదారులు సచివాలయాల వద్దకు గానీ, నగరపాలక సంస్థ కార్యాలయం వద్దకు గానీ వెళ్లాల్సిన అవసరం లేదని తెలిపారు. ఇతర ప్రాంతాలకు వెళ్లిన పింఛన్ లబ్ధిదారులు 31వ తేదీ పింఛన్ తీసుకునేందుకు అందుబాటులో ఉండాలని కోరారు. ఏదైనా ఇతర కారణాలతో 31వ తేదీ పింఛన్ తీసుకోని వారు 2025 జనవరి రెండో తేదీ తప్పనిసరిగా పింఛన్ తీసుకోవాలని కోరారు.

# వైసీపీ పాలనలో విద్యుత్ వ్యవస్థ నాశనం

## - ఆ ప్రభుత్వ పాపాలే ప్రజలకు శాపాలు - ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

**ప్రజాశక్తి - మార్టూరు రూరల్**

వైసీపీ ప్రభుత్వ పాపాలే ప్రజలకు విద్యుత్ శాపంగా మారిందని, వైసిపి పాలనలో విద్యుత్ వ్యవస్థ నాశనమైందని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ మాజీ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. మార్టూరులోని ఇసుకదర్శి క్యాంపు కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వంపై వైసీపీ నేతలు ఇప్పటికైనా అసత్య ప్రచారాలు మానుకోవాలని సూచించారు. విద్యుత్ ఛార్జీలు పెరిగాయంటూ గగ్గోలు పెడుతున్న వైసిపి శ్రేణులకు ఆ శాపం...ఆ పాపం మీదేనని హెచ్చరించారు. విద్యుత్ ఛార్జీల పెంపు ప్రతిపాదన జగన్ హయాంలోనే జరిగిందని వైసీపీ అధికారంలో ఉన్నప్పుడే ఛార్జీలు పెంచాలని డిస్కంలు ఈఆర్సీని కోరాయని గుర్తు చేశారు. ఛార్జీలు పెంచాలంటూ డిస్కములకు సిఫార్సు చేసింది జగన్ కాదా అంటూ ఎమ్మెల్యే ఏలూరి ప్రశ్నించారు. జగన్ చర్యలతో విద్యుత్ వ్యవస్థ సర్వనాశనం అయిందన్నారు. ఐదేళ్లలో 10 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి 32

ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

వేల కోట్ల భారం ప్రజలపై మోపింది నిజం కాదా.? అని అన్నారు. వైసీపీకి ధర్నాలు చేసే నైతికత లేదని గుర్తు చేశారు. విద్యుత్ ఛార్జీలు పెంచాలని ప్రతిపాదన చేసి.. వైసీపీ శ్రేణులతో ధర్నా చేయించడం తుగ్లక్ చర్య అన్నారు. గత పాలనలో విద్యుత్ రంగంపై జగన్ పెనుభారం మోపారన్నారు. ఈ రంగంపై జగన్ దాదాపు రూ.లక్షా 30 వేల కోట్ల భారం వేశారని మండిపడ్డారు. సోలార్, విండ్ ఎనర్జీ పీపీఏలను రద్దు చేసి ఏపీకి 7 వేల మెగావాట్ల విద్యుత్‌ను జగన్ అందుబాటులో లేకుండా చేశారని ఆయన తెలిపారు. విద్యుత్ ఛార్జీల పెంపుతో పాటు ట్రూఅప్ చార్జీలు అంటూ రూ.20 వేల కోట్లు ప్రజలపై భారం మోపింది జగన్ రెడ్డేనని, ప్రజలపై భారం మోపిన జగన్ ఇంటి ముందే ధర్నాలు చేయాలన్నారు. విద్యుత్ ఛార్జీల పెంపుతో చంద్రబాబుకు ఎలాంటి సంబంధం లేదన్నారు. నేడు రాష్ట్రంలో 20 వేల మెగా వాట్ల విద్యుత్ సామర్థ్యం గల విద్యుత్ ప్లాంట్లు చంద్రబాబు పాలనలో నిర్మించినవేనన్నారు. ఇందువల్లనే రైతులకు ఉచిత విద్యుత్ ఇవ్వగలుగుతున్నామని గుర్తు చేశారు. విద్యుత్ ఛార్జీల పేరుతో షాకులు ఇచ్చి... శోకాలు పెట్టడం జగన్‌కే చెల్లిందన్నారు. జగన్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజలను అన్ని రకాలుగా మోసగించడం వల్లే ప్రజలు 11 సీట్లకు పరిమితం చేశారని, ఇకనైనా జగన్ తీరు మార్చుకొని ప్రజలను మోసగించే చర్యలకు పాల్పడవద్దని హితవు పలికారు.

డైరీతో ఎస్పీ, ఏఎస్పీ, డీఎస్పీలు

# పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ డైరీ అందజేత

**ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి ద్వారకా తిరుమలరావు ఆవిష్కరించిన రాష్ట్ర పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ డైరీ-2025ను శనివారం జిల్లా పోలీస్ జిల్లా కార్యాలయంలో జిల్లా ఎస్పీ దామోదర్ పోలీస్ అధికారులకు అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు అధికారులు, సిబ్బంది తమ విధులను క్రమశిక్షణతో సమర్థవంతంగా నిర్వర్తించి, శాంతిభద్రతలను కాపాడుతూ ప్రజల మన్ననలు పొందాలన్నారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, డిఎస్పీలు ఆర్.శ్రీనివాసరావు, లక్ష్మి నారాయణ, నాగరాజు, మహేశ్వరరావు, అసోసియేషన్ సభ్యులు ఐటి కోర్ సిఐ సూర్యనారాయణ, సింగరాయకొండ సిఐ హజరత్తయ్య, తిరుపతి స్వామి, బాషా మరియు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాల్లో

# ర్యాంపులు ఏర్పాటు చేయాలి

## అధికారులకు కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశం

**ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్**

జిల్లాలో ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో వికలాంగుల కోసం వీల్ చైర్స్, ర్యాంపులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఎ. తమీమ్‌అన్సారియా అధికారులకు ఆదేశించారు. స్థానిక ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వికలాంగుల కమిటీ సభ్యులతో వికలాంగుల చట్టం 2016 అంశాలపై ఆమె ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్‌లో వికలాంగులు ఫిర్యాదులు ఇవ్వడానికి వచ్చినప్పుడు తాత్సారం చేయకుండా వారి సమస్యల పరిష్కరించాలని క్రైమ్ బ్రాంచ్ ప్రత్యేక డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్‌ను ఆదేశించారు. మరలా మూడు నెలలకు కమిటీ సభ్యులతో పునఃసమీక్ష ఉంటుందన్నారు. వికలాంగుల కమిటీ సభ్యుల నుండి వారి అభిప్రాయాలకు అనుగుణంగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సమావేశంలో వికలాంగుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు జి. అర్చన, జడ్పీ సిఇఒ బి.చిరంజీవి, డిఎం హెచ్ఒ డాక్టర్ టి.వెంకటేశ్వర్లు, ఎపిడివిపి కోఆర్డినేటర్, డిఆర్‌డిఎ పిడి టి.రవి కుమార్ పాల్గొన్నారు.

## రైతుపై లాఠీతో దాడి

**ప్రజాశక్తి-ఒంగోలు క్రైం**

ఒంగోలు ఆర్టీసీ బస్ డిపోలో బస్ కోసం ఎదురు చూస్తున్న నాగులుప్పలపాడు మండలం బి.నిడమానూరు గ్రామానికి చెందిన రైతు పిడతల మార్క్‌ను 'తాగి ఉన్నావు.. బయటకు పో..' ఓ హోంగార్డు లాఠీతో విపరీతంగా దాడి చేశాడు. దీంతో మార్క్ ఒంటిపై వాతలు పడ్డాయి. న్యాయం చేయాలని బాధితుడు కోరుతున్నారు.

మార్క్ ఒంటిపై వాతలు

# రైతులకు కోలుకోలేని దెబ్బ

బంగాళాఖాతంలో వరుసగా ఏర్పడుతున్న అల్పపీడన ప్రభావంతో కురుస్తున్న వర్షాల కారణంగా పంటలు దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. పంటలు చేతికందే దశలో కురుస్తున్న ఈ వర్షాల కారణంగా బాపట్ల జిల్లాలో వరి పండించిన రైతులు, ప్రకాశం జిల్లాలో మెట్ట రైతులు నష్టపోయారు. ఈ నెలలోనే మూడు పర్యాయాలు వరుసగా కురిసిన వర్షాలు రైతులను ఆందోళనకు గురిచేశాయి. వ్యవసాయశాఖ అధికారులు పంటల నష్టం గురించి అంచనాలు వేస్తున్నారు గానీ నష్టపోయిన రైతులకు పంట నష్టపరిహారం విషయంపై ప్రభుత్వం నుంచి ఎలాంటి ప్రకటన రావడం లేదు. ముఖ్యంగా వర్షాల కారణంగా ధాన్యంలో తేమ వల్ల రైతులు తమ పంటను తెగనమ్ముకోవలసి వస్తోంది. ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ప్రారంభించింది. ధాన్యం కోతల సమయంలో ముందుగా ఆ పంటను సిబ్బంది తనిఖీ చేసి తేమ శాతాన్ని బట్టి ఆ పంటను కోయవచ్చా లేదా అనే విషయాన్ని రైతులకు సూచించాలి. ప్రభుత్వం విధానాలపై పూర్తిస్థాయిలో రైతులకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత వ్యవసాయశాఖ అధికారులపై ఉంది.కాని ఇవేవి రైతులకు చేరడం లేదు. ఇటీవల ధాన్యం అమ్మిన రైతుల వద్ద నుండి అభిప్రాయ సేకరణ జరగ్గా రైతులు అసంతృప్తిగా ఉన్నట్లు నివేదికలు వచ్చాయి. రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేసే సమయంలో తేమ శాతం అధికంగా ఉందని సాకు చూపి ఒక క్వింటాకు అదనంగా 10 కేజీల చొప్పున ధాన్యాన్ని రైస్ మిల్లర్లు డిమాండ్ చేస్తున్నారు. కొందరు మిల్లర్లు తమ కోటా కొనుగోళ్లు అయిపోయాయని చెబుతున్నారు. రైతులకు తమ ధాన్యాన్ని నిల్వ చేసుకునే సౌకర్యం లేకపోవడంతో తక్కువ ధరకే ధాన్యాన్ని ప్రైవేట్ వ్యాపారులకు అమ్ముకాలు జరపాల్సి వస్తోంది.

దశాబ్దకాలం అనంతరం సాగునీటి సంఘాలకు ఎన్నికలు జరిగాయి. మూడు దశల్లో సాగునీటి సంఘాల ప్రతినిధులు కొలువుతీరారు. వైసిపి వారు ఈ ఎన్నికలను బహిష్కరించడంతో ఏకగ్రీవంగా జరిగాయి. గడచిన కాలమంతా పంటకాలువలకు మరమ్మతులు లేకపోవడంతో చివరి భూములకు సాగు నీరు అందే పరిస్థితి లేకపోయింది. భారీవర్షాలు, వరదలకు కాలువలకు పడిన గండ్లు పూడ్చేందుకు నిధులు లేక పంట పొలాలకు నీరందక రైతులు నష్టపోయారు. కూటమి ప్రభుత్వం కొలువుదీరిన తరువాత కూడా నిధులు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు గానీ పనులు ఎక్కడా జరిగిన దాఖలాలు లేవు. సాగునీటి సంఘాలు ఏర్పడిన నేపథ్యంలో ఇప్పుడైనా పంటకాలువల మరమ్మత్తులు చేపట్టాల్సి ఉంది. భారీవర్షాల కారణంగా వచ్చే వరదనీరు వేగంగా బయటకు వెళ్లే డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో చేతికి అందివచ్చే సమయంలో వరదల తాకిడికి రైతులు తమ పంటలను నష్టపోతున్నారు. మురుగుకాలువ మరమ్మతులు కూడా జరపాల్సి ఉంది.

రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన నూతన మద్యం పాలసీ ద్వారా తమకు లాభాలు వస్తాయని మద్యం వ్యాపారులు లక్షలు వెచ్చించి మద్యం దుకాణాలు ఏర్పాటు చేసుకున్నారు. మద్యం షాపులను దక్కించుకునేందుకు దాదాపు అన్ని ప్రాంతాల్లో అధికారం అండగా సిండికేట్‌లుగా ఏర్పడ్డారు. అయితే పెట్టుబడి ఖర్చులు పెరిగి, ప్రభుత్వం ఇస్తాన్న పర్సంటేజీలో కోత పడడంతో షాపులు దక్కించుకున్న వారు నష్టాల పాలవుతున్నట్లు చెబుతున్నారు. దీంతో సిండికేట్ కాని ప్రాంతాల్లో కూడా అందరు కలసి పోయారు. అన్ని గ్రామాల్లో మద్యం దుకాణాలకు అనుబంధంగా బెల్ట్ షాపులు పెట్టారు. ఇవన్నీ అధికార పార్టీ నేతల అండదండలతోనే సాగుతున్నాయి. కొన్ని చోట్ల నేరుగా పర్సంటేజీ పద్ధతి అమలులో ఉండగా కొన్ని చోట్ల షాపుల్లో భాగాలు తీసుకున్నారు. బెల్ట్ షాపులు సజావుగా సాగాలంటే అందరికి నెలనెలా మామూళ్లు ఇవ్వడం తప్పనిసరి అయింది. ఈ కారణంగా బెల్ట్ షాపుల జోరు పెరిగింది.

అధికార పార్టీ నేతలకు మరొక ఆదాయ వనరుగా ఉన్న ఇసుక అక్రమ తవ్వకాలు, అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. ఇసుక అక్రమ అమ్మకందారుల మధ్య జరుగుతున్న ఆధిపత్య పోరు ఘర్షణపూరితంగా మారుతోంది. చీరాల మండలం, బోయినవారిపాలెం వద్ద ఇసుక తవ్వకాల కోసం ఉంచిన ప్రొక్లయినర్‌ను గుర్తుతెలియని వ్యక్తులు తగులబెట్టారు. అధికారపార్టీకి చెందిన ప్రజాప్రతినిధుల అనుచరులుగా ఉన్న వారే ఈ ఇసుక వ్యాపారం చేస్తూ లెక్కల్లో వచ్చిన తేడా కారణంగా ఈ ఘటన జరిగిందని చెబుతున్నారు. ఘర్షణలు జరిగే పరిస్థితులు తలెత్తుతున్నా జిల్లా అధికార యంత్రాంగం మౌనం దాల్చుతుంది.

పెంచిన విద్యుత్ ఛార్జీలకు నిరసనగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో ఆందోళనకు పిలుపునిచ్చింది. అందులో భాగంగా ప్రకాశం, బాపట్ల జిల్లాల పరిధిలో ఉన్న నియోజకర్గాల్లో వైయస్సార్‌సీపీ నేతలు విద్యుత్ ఛార్జీల పెంపుపై నిరసన కార్యక్రమాలు చేపట్టారు. కూటమి ప్రభుత్వం అధికారంలో కొచ్చిన గత ఏడు నెలలుగా ప్రతినెలల్లోనూ షాక్ ఇస్తూనే ఉన్నారని ఈ సందర్భంగా నేతలు పేర్కొన్నారు. తక్షణమే ప్రజలపై మోపిన విద్యుత్ భారాలు తొలగించాలని డిమాండ్ చేశారు.

- ప్రజాశక్తి, బాపట్ల జిల్లా